


ధ్వజస్తంభానికి మొక్కి


అఖిలాండం వద్ద టెంకాయకొట్టి


హారతిచ్చి




అన్నదానానికి బిడ్డపేర విరాళమిచ్చి, భక్తులకు వడ్డించి

బిడ్డ కోసం..

ఆమె ఈ నేలమీద పుట్టలేదు. ఆమె హిందువు కాదు. ఆమె ఆచార వ్యవహారాలు భిన్నమైనవి. అయినా హిందూ విశ్వాసాలకు కట్టుబడ్డారు. పూజాపునస్కారాలు చేసి, మన ఆచారాలు పాటించారు. బిడ్డ కోసం ఒక తల్లి పడ్డ తపన ఇది. పవన్‌కల్యాణ్ సహచరి అన్నా లెజినోవా రెండు రోజులుగా తిరుమలలో వ్యవహరించిన తీరు అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తమ కుమారుడు మార్క్ శంకర్ గాయపడడంతో తల్లడిల్లిన ఆ తల్లి.. స్వల్పగాయాలతో క్షేమంగా బిడ్డ బయటపడడంతో తేలికపడి, తిరుమల కొండకు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రష్యాలో పుట్టి పెరిగిన అన్నా లెజినోవా క్రిస్టియన్ అయినప్పటికీ శ్రీవేంకటేశ్వరుడిమీద సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ సంతకం చేశారు. హిందూ ఆచారాలకు అనుగుణంగా గుండు చేసుకుని, స్వామిని దర్శించుకున్నారు.


తనూ అందరితో కలిసి భోంచేసి..

అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఏం చేయాలంటే..!

● అగ్నిమాపక వారోత్సవాల్లో అవగాహనా కార్యక్రమాలు


అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదం సంభవిస్తే.. ఏం చేయాలి? ఎలా బయటపడాలి? అనే విషయాలపై అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో వివిధ అంశాలపై ప్రాక్టికల్‌గా డ్రిల్ చేసి వివరించనున్నారు. ఎండాకాలం ఎక్కువగా అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే విలువైన ఆస్తులు కాలి బూడిదయ్యే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏటా నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై జాగ్రత్తలు సూచించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి నివాళులర్పించారు. 15న ప్రధాన కూడళ్లలో ప్రదర్శన, 16న అపార్ట్‌మెంట్లు, నివాస ప్రాంతాల్లో, 17న పాఠశాలలు, కళాశాలల వద్ద, 18, 19, 20 తేదీల్లో పరిశ్రమలు, పెట్రోలు బంకులు, వర్తక, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, ఫంక్షన్ హాళ్ల వద్ద అవగాహన కల్పిస్తారు.

తిరుపతి డీఎస్పీగా భక్తవత్సలం బాధ్యతల స్వీకరణ

● శాంతి భద్రతలు, నేరాలు నియంత్రణకు పెద్దపీట



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర డీఎస్పీగా భక్తవత్సలం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యవేడు, వములకలచెరువు స్టేషన్లలో పనిచేశారు. ప్రస్తుతం జరిగిన డీఎస్పీల బదిలీల్లో తిరుపతి డీఎస్పీగా భక్తవత్సలంను ప్రభుత్వం నియమించింది. దీంతో ఈయన తిరుపతి డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా ఎస్పీ హర్షవర్ధనరాజును కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, నేరాల నియంత్రణకు అన్ని సర్కిళ్ళ సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేస్తామని చెప్పారు. విధులు పట్ల నిర్లక్ష్య భావాన్ని సహించేది లేదన్నారు.

మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు

● మాజీ ఎమ్మెల్యే అనుచరుడి బరితెగింపు

తిరుచానూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఓ ఉద్యోగినిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనుచరుడు లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన సోమవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా... తిరుపతి మాజీ ఎమ్మెల్యే సిఫారసుతో వెంకటరమణ అనే వ్యక్తి గతంలో ఒప్పంద కార్మికుడిగా శిల్పారామంలో అటెండర్‌గా చేరాడు. శిల్పారామానికి చెందిన రాష్ట్ర స్థాయి అధికారితో పాటు నామినేటెడ్ పదవిలో ఉన్న ఓ నాయకుడి కుటుంబంతో ఇతడికి పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో వెంకటరమణ పెత్తనం చెలాయిస్తున్నాడు. పదిరోజుల క్రితం ఇతడు ఓ ఉద్యోగిని వేధించాడు. ఆమె ఎదురుతిరగడంతో సస్పెండ్ చేయిస్తా... తానేది అనుకుంటే అది జరుగుతుందని బెదిరించాడు. చివరకు బాధితురాలు తోటి ఉద్యోగుల వద్ద వాపోయింది. దీంతో వారంతా ఏకమై సోమవారం సంస్థ ఏవో సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏవోను వివరణ కోరగా బాధితురాలి ఫిర్యాదును ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న ఓ ఉన్నతాధికారి బెదిరించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మిన్నకుండిపోయినట్లు తెలిసింది.

కిక్కిరిసిన ముక్కంటి ఆలయం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. వారాంతపు సెలవులు, వరుస సెలవులు కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు 29వేలమంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. రూ.500 అంతరాలయ దర్శనం 586, రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 4,554మంది, రూ.50 ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా 3,648మంది భక్తులు దర్శించుకున్నారు. ఇక రూ.500 రాహుకేతు టిక్కెట్ల ద్వారా 3,087మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 1,561, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 551మంది, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 281మంది, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 100మంది భక్తులు పూజలు చేయించుకున్నారు. ఐదు రకాల ప్రసాదాలు కలిపి 30,353 అమ్ముడైనట్లు అధికారులు చెప్పారు.



ఇంగ్లాండ్ సిరీస్ ఛాలెంజింగ్

● టీం ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్

తిరుమల, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): ఇంగ్లాండ్ సిరీస్ ఛాలెంజింగ్‌గా ఉండబోతుందని టీం ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లన్నీ ఎప్పుడూ సవాలుగానే ఉంటాయన్నారు. తిరుమల శ్రీవారిని ఆయన సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ.. టీ20 వరల్డ్ కప్ గెలిచాక శ్రీవారిని దర్శించుకున్న తాను ఇండియా ఛాంపియన్ ట్రోఫీ కూడా గెలవాలని మొక్కుకున్నట్టు తెలిపారు. ప్రస్తుత యువ క్రికెటర్లు ఐపీఎల్‌లో తీవ్ర ఒత్తిడిలో బాగా ఆడుతున్నారన్నారు. ఇండియన్ టీంకు వారు వచ్చినప్పుడు కలిసొస్తుందని అభిప్రాయపడ్డారు.

అమెరికాలో వెంకటగిరి యువకుడి మృతి

వెంకటగిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కిన్నంబేటి వరప్రసాద్(బాబ్జీ) కుమారుడు విశ్వతేజ(34) అమెరికాలో మృతి చెందినట్లు సమాచారం. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న విశ్వతేజ అక్కడి అమ్మాయినే వివాహం చేసుకున్నాడు. అతడి మృతికి గల కారణాలు తెలియరాలేదు.


వేణుగోపాలస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

దేవతలు దిగివచ్చిన వేళ...


దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

వైభవంగా వేణుగోపాలుడి రథోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం ఉత్సాహంగా సాగింది. ఉదయం అభిషేకాలు, విశేష అలంకారం, ప్రాకారోత్సవం జరిగింది. అనంతరం రథానికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మజ్జిగ చంద్రమౌళీరెడ్డి, సహాయ కమిషనర్ జె.శ్రీనివాసులు, ధర్మకర్తలు పూజలు చేసి గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొట్టి రథాన్ని ముందుకు కదిలించారు. బ్రాహ్మణవీధి, ఈఎస్ఆర్ఎం హైస్కూల్, పొట్టిశ్రీరాములు విగ్రహం, అలంకార్ సెంటర్, రాజాగారివీధి, రావిచెట్టు సెంటర్, శివాలయం సెంటర్ల మీదుగా తిరిగి ఆలయం వద్దకు రథం చేరుకుంది. కాగా, రథం లాగడంలో దూకుడు పెంచడంతో బ్రాహ్మణవీధి ట్రాన్స్‌ఫారం వద్ద ఇబ్బంది ఏర్పడింది. కొద్దిసేపు రథం ముందుకు కదల్లేదు. చివరకు రథం ముందుకు సాగడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం పూలంగిసేవ, విశేష పూజలు జరిగాయి. అనంతరం పుష్పక విమానాల అలంకారం కనులపండువగా జరిగింది. స్వామికి నగరోత్సవం పడారుపల్లి వరకు వైభవంగా జరిగింది.


కోటూరుపల్లిలో కూలిన విద్యుత్ స్తంభం

గాలివాన బీభత్సం

కలువాయి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : గాలివాన రైతన్నను ముంచుతోంది. ఆదివారం రాత్రి కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో కలువాయి మండలంలో నిమ్మ, మామిడితోటలకు నష్టం వాటిల్లింది. ఉయ్యాలపల్లి, యర్రబల్లి, కోటూరుపల్లి గ్రామాల్లో నిమ్మ చెట్లు దెబ్బతినగా, తోటలలోని మామిడి కాయలు రాలిపోయాయి. కొన్ని చోట్ల నిమ్మచెట్లు వేర్లతోపాటు నేలకొరిగాయి. కోటూరుపల్లిలో విరగడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. కలువాయి, వెంకటరెడ్డిపల్లిలో ఆరబోసుకున్న ధాన్యం తడవడంతో రైతులు అవస్థలు పడ్డారు. తడిచిన ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి వీ.ప్రతాప్, వీఆర్వో కరుణాకర్ పరిశీలించారు. దెబ్బతిన్న నిమ్మతోటలను మండల ఉద్యాన అధికారి మిథాలి పరిశీలించారు.

● **అనంతసాగరం** : మండలంలోని గౌరవరం, సంజీవనగరం గ్రామాల్లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. దీంతో బొప్పాయి పంటకు నష్టం వాటిల్లింది.


కలువాయి : ఉయ్యాలపల్లిలో నేలవాలిన నిమ్మచెట్టు


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన ఎమ్మెల్యే సోమిరెడ్డి తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు సోమవారం జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభిమానులు ఘననివాళులర్పించారు. నెల్లూరులోని వీఆర్సీ కూడలి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికికలెక్టర్ ఆనంద్, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మేయర్ స్రవంతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే సోమిరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ప్రజాసంఘాలు, ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- నెల్లూరు (హరనాథపురం, ఆంధ్రజ్యోతి)

ఆ సెల్‌ఫోన్లు ఏమైనట్టు?

వైసీపీ హయాంలో వలంటీర్లకు అందజేసిన మొబైళ్లు ఏమైనట్టు!? ఏడాది కాలంగా స్టోరూంలలోనే మూగనోము పట్టిన సెల్‌ఫోన్లను తిరిగి వినియోగంలోకి తెస్తారా!? ఇంతకూ అవన్నీ సవ్యంగానే పనిచేస్తాయా!? వీటన్నిటికీ అధికార యంత్రాంగమే సమాధానం ఇవ్వాలి. వైసీపీ హయాం లో వలంటీర్ల కోసమంటూ సుమారు రూ.8.40 కోట్లతో మొబైళ్లు కొనుగోలు చేసి, అందజేశారు. అయితే, ఏడాది క్రితం వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించిన అధికారులు వారి నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని భద్రపరిచింది. స్టోరూంలలోనే మగ్గుతున్న ఆ మొబైళ్లను తిరిగి వినియోగంలోకి తెస్తారా!? లేదా!? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)



గత వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి జిల్లాలో 12వేల మందిని నియమించింది సంక్షేమ పథకాల అమ లు, వలంటీర్ పరిధిలోని కుటుంబ సభ్యుల వివరాలు తదితరాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూ పొందించింది. దీని వినియోగానికి వలంటీర్లకు కొత్త సెల్ ఫోన్లు కొనిచ్చింది. ఒక్కో ఫోన్‌ను రూ.7వేలు చొప్పున 12 వేల ఫోన్లు కొనుగోలు చేసింది. అయితే, వలంటీర్ల వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీ నాయకుల అడ్డాగా మారిపోయింద న్న ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తడం, వలంటీర్లు అధికా ర పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారనే ఆరోపణల నేప థ్యంలో ఎన్నికల సంఘం వీరిని ఎన్నికల విధుల నుంచి తప్పించింది. దీంతో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారాని కి వాడుకునే క్రమంలో వలంటీర్లతో బలవంతపు రాజీనా మా చేయించారు. ఇలా రాజకీయాల కు బలైన వలంటీర్ల నుంచి ఎన్నికల సంఘం ఆదేశాలతో అధికార యం త్రాంగం గతంలో వారికి ఇచ్చిన సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులు, డివైజర్లు స్వాధీనం చేసుకుంది.

● **ఏడాదిగా స్టోర్ రూముల్లోనే..**

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వలంటీర్ల విషయంలో ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. అలాగే ఏడాది క్రితం వారి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైళ్ల రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లోని (ఆర్డీవో) స్టోర్ రూముల్లో మగ్గిపోతున్నాయి. ప్రస్తుతం అవి పనిచేసే కండిష న్‌లో ఉన్నాయా అనేది కూడా అనుమానమే. రూ.8.40 కోట్లతో కొనుగోలు చేసిన ఫోన్లను నిరుపయోగంగా పడే యటంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


● **సచివాలయ సిబ్బందికిస్తే..**

ప్రస్తుతం ప్రజలకు సేవలు అందిస్తున్న సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం తరఫున మొబైల్, సిమ్ము ఇవ్వ లేదు. దీంతో వీరే సొంత నిధులతో కొనుగోలు చేయాల్సి వస్తోంది. సిమ్ రీ చార్జి, డేటా రీచార్జి ఖర్చు కూడా సచివాలయ సిబ్బందే భరించాల్సి వస్తోం ది. గతంలో వలం టీర్లు పనిచేస్తున్న రోజుల్లో సచివాలయ సిబ్బందికి మొబైల్ వాడకం తక్కువ. ఇప్పుడు వలంటీర్లను లేక పోవడంతో సచివాలయ సిబ్బందిపై పనిభారం పెరిగింది. దీంతో పని వేగంగా చేయాలంటే ఎక్కువ ర్యామ్ కలిగిన మొబైళ్ల అవసరం. డేటా ఖర్చు కూడా ఎక్కువే అవు తోంది. వలంటీర్ల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైళ్లను, సిమ్ కార్డులను సచివాలయా లకు అప్పగించి, గతంలో లా రీచార్జి ప్రభుత్వమే చేయించగలిగితే తమకు కొంత ఊరటగా ఉంటుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు.

వైసీపీ పాలనలో రూ.8.40 కోట్లతో కొనుగోలు

ఎన్నికల వేళ స్వాధీనం చేసుకున్న అధికారులు

ఏడాదిగా స్టోరూముల్లో మూగనోము



ఉష్ణోగ్రత వివరాలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	38.9	29.5
కావలి	37	28
ఆత్మకూరు	39	28
ఉదయగిరి	39	26
కందుకూరు	38	28





వేణుగోపాలస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

దేవతలు దిగివచ్చిన వేళ...



దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

వైభవంగా వేణుగోపాలుడి

రథోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం ఉత్సాహంగా సాగింది. ఉదయం అభిషేకాలు, విశేష అలంకారం, ప్రాకారోత్సవం జరిగింది. అనంతరం రథానికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మజ్జిగ చంద్ర మౌళిరెడ్డి, సహాయ కమిషనర్ జె.శ్రీనివాసులు, ధర్మకర్తలు పూజలు చేసి గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొట్టి రథాన్ని ముందుకు కదిలించారు. బ్రాహ్మణవీధి, ఈఎస్ఆర్ఎం హైస్కూల్, పొట్టిశ్రీరాములు విగ్రహం, అలంకార్ సెంటర్, రాజాగారివీధి, రావిచెట్టు సెంటర్, శివాలయం సెంటర్ల మీదుగా తిరిగి ఆలయం వద్దకు రథం చేరుకుంది. కాగా, రథం లాగడంలో దూకుడు పెంచడంతో బ్రాహ్మణవీధి ట్రాన్స్‌ఫారం వద్ద ఇబ్బంది ఏర్పడింది. కొద్దిసేపు రథం ముందుకు కదల్లేదు. చివరకు రథం ముందుకు సాగడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం పూలంగిసేవ, విశేష పూజలు జరిగాయి. అనంతరం పుష్పక విమానాల అలంకారం కనులపండువగా జరిగింది. స్వామికి నగరోత్సవం పడారుపల్లి వరకు వైభవంగా జరిగింది.



కోటూరుపల్లిలో కూలిన విద్యుత్ స్తంభం

గాలివాన బీభత్సం

కలువాయి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : గాలివాన రైతన్నను ముంచుతోంది. ఆదివారం రాత్రి కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో కలువాయి మండలంలో నిమ్మ, మామిడితోటలకు నష్టం వాటిల్లింది. ఉయ్యాలపల్లి, యర్రబల్లి, కోటూరుపల్లి గ్రామాల్లో నిమ్మ చెట్లు దెబ్బతినగా, తోటలలోని మామిడి కాయలు రాలిపోయాయి. కొన్ని చోట్ల నిమ్మచెట్లు వేర్లతోపాటు నేలకొరిగాయి. కోటూరుపల్లిలో విరగడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. కలువాయి, వెంకటరెడ్డిపల్లిలో ఆరబోసుకున్న ధాన్యం తడవడంతో రైతులు అవస్థలు పడ్డారు. తడిచిన ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి వీ.ప్రతాప్, వీఆర్వో కరుణాకర్ పరిశీలించారు. దెబ్బతిన్న నిమ్మతోటలను మండల ఉద్యాన అధికారి మిథాలి పరిశీలించారు.

● **అనంతసాగరం :** మండలంలోని గౌరవరం, సంజీవనగరం గ్రామాల్లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. దీంతో బొప్పాయి పంటకు నష్టం వాటిల్లింది.



కలువాయి : ఉయ్యాలపల్లిలో నేలవాలిన నిమ్మచెట్టు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన ఎమ్మెల్యే సోమిరెడ్డి తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు సోమవారం జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభిమానులు ఘననివాళులర్పించారు. నెల్లూరులోని వీఆర్సీ కూడలి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికికలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మేయర్ స్రవంతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే సోమిరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ప్రజాసంఘాలు, ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- నెల్లూరు (హరనాథపురం, ఆంధ్రజ్యోతి)

దూసుకొచ్చిన

మృత్యువు!

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నలుగురి మృతి

రాపూరులోనే ఇద్దరు మృత్యువాత

జిల్లాలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. మితిమీరిన వేగం కారణంగానే ఈ ప్రమాదాలు జరిగాయి. రాపూరులో కారు ఢీకొని ఇద్దరు, పొదలకూరులో లారీ ఢీకొని ఒకరు, దుత్తలూరులో ప్రైవేటు బస్సు ఢీకొని ఓ బాలుడు దుర్మరణం పాలయ్యారు.





మృతులు సరస్వతమ్మ, సురేష్ (ఫైల్)

రాపూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తు ఆపై మితిమీరిన వేగం ఇద్దరిని బలిగొంది. రాపూరులో వడ్ల ఆరబెట్టేందుకు వెళ్లిన బంధువులను సోమవారం సాయంత్రం వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. స్థానికుల కథనం మేరకు... అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన రామచంద్రయ్య, మల్లిఖార్జునలు సోమవారం సాయంత్రం నెల్లూరు నుంచి సొంతూరుకు కారులో బయలుదేరారు. రాపూరులోని తిక్కనవాటిక పార్కు వద్ద ప్రధాన రహదారిపై వడ్లు ఆరబెట్టేందుకు పట్టణానికి చెందిన గార్లపాటి సురేష్ (26), గంధం సరస్వతమ్మ (46) బైక్‌పై వచ్చి అక్కడ ఆగారు. ఈలోపు వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి సురేష్, సరస్వతమ్మలను ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కారు డ్రైవింగ్ చేస్తున్న రామచంద్రయ్య మద్యంమత్తులో ఉన్నట్టు సమాచారం. విషయం తెలుసుకున్న వెంటనే రాపూరు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● ప్రైవేట్ బస్సు ఢీకొని బాలుడు..



అన్నంరెడ్డి చేతన్‌రెడ్డి (ఫైల్)

దుత్తలూరు (ఉదయగిరి) : ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన దుత్తలూరు సెంటర్ సమీపాన జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసుల వివరాల మేరకు.. దుత్తలూరుకు చెందిన అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పెద్ద కుమారుడు చేతన్‌రెడ్డి(13) తన తండ్రి నిర్వహిస్తున్న కేఫ్ వద్దకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. జాతీయ రహదారి దాటే క్రమంలో ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి బెంగళూరుకు వెళుతున్న ఓ ప్రైవేటు బస్సు వేగంగా వస్తూ ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్‌లో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆదిలక్ష్మీ తెలిపారు. కాగా, వైసీపీ నేత ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చేతన్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి, వెంకటేశ్వరరెడ్డిని ఓదార్చారు.

● లారీ ఢీకొని చేనేత కార్మికుడు



బండి రామయ్య (ఫైల్)

చేజర్ల/పొదలకూరు (ఆంధ్రజ్యోతి) : పొదలకూరు సమీపంలో బైక్‌ను లారీ ఢీకొనడంతో చేనేత కార్మికుడు బండి రామయ్య (42) మృతి చెందాడు. చేజర్ల మండలం చిత్తలూరుకు చెందిన బండి రామయ్య తన కుమారుడికి ఇంటర్ ఇంప్రూవ్‌మెంట్ మార్కుల కోసం నెల్లూరులోని ఒక ప్రైవేటు కళాశాల హాస్టల్‌లో వదిలిపెట్టి తిరిగి తన భార్య బండి శ్రీవాణితో కలసి స్వగ్రామానికి వస్తుండగా పొదలకూరు సమీపంలో లారీ ఢీకొంది. దీంతో బండి రామయ్య అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీవాణి తీవ్రంగా గాయపడడంతో పొదలకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ హయాంలో వలంటీర్లకు అందజేసిన మొబైళ్లు ఏమైనట్టు!? ఏడాది కాలంగా స్టోర్‌రూంలలోనే మూగనోము పట్టిన సెల్‌ఫోన్లను తిరిగి వినియోగంలోకి తెస్తారా!? ఇంతకూ అవన్నీ సవ్యంగానే పనిచేస్తాయా!? వీటన్నిటికీ అధికార యంత్రాంగమే సమాధానం ఇవ్వాలి. వైసీపీ హయాంలో వలంటీర్ల కోసమంటూ సుమారు రూ.8.40 కోట్లతో మొబైళ్లు కొనుగోలు చేసి, అందజేశారు. అయితే, ఏడాది క్రితం వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించిన అధికారులు వారి నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని భద్రపరిచింది. స్టోర్‌రూంలలోనే మగ్గుతున్న ఆ మొబైళ్లను తిరిగి వినియోగంలోకి తెస్తారా!? లేదా!? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

ఆ సెల్‌ఫోన్లు

ఏమైనట్టు?



గత వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి జిల్లాలో 12వేల మందిని నియమించింది సంక్షేమ పథకాల అమలు, వలంటీర్ పరిధిలోని కుటుంబ సభ్యుల వివరాలు తదితరాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపొందించింది. దీని వినియోగానికి వలంటీర్లకు కొత్త సెల్ ఫోన్లు కొనిచ్చింది. ఒక్కో ఫోన్‌ను రూ.7వేలు చొప్పున 12 వేల ఫోన్లు కొనుగోలు చేసింది. అయితే, వలంటీర్ల వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీ నాయకుల అడ్డాగా మారిపోయిందన్న ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తడం, వలంటీర్లు అధికార పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం వీరిని ఎన్నికల విధుల నుంచి తప్పించింది. దీంతో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారానికి వాడుకునే క్రమంలో వలంటీర్లతో బలవంతపు రాజీనామా చేయించారు. ఇలా రాజకీయాలకు బలైన వలంటీర్ల నుంచి ఎన్నికల సంఘం ఆదేశాలతో అధికార యంత్రాంగం గతంలో వారికి ఇచ్చిన సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులు, డివైజర్లు స్వాధీనం చేసుకుంది.

● ఏడాదిగా స్టోర్ రూముల్లోనే..

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వలంటీర్ల విషయంలో ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. అలాగే ఏడాది క్రితం వారి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైళ్ల రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లోని (ఆర్డీవో) స్టోర్ రూముల్లో మగ్గిపోతున్నాయి. ప్రస్తుతం అవి పనిచేసే కండిషన్‌లో ఉన్నాయా అనేది కూడా అనుమానమే. రూ.8.40 కోట్లతో కొనుగోలు చేసిన ఫోన్లను నిరుపయోగంగా పడేయటంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ పాలనలో రూ.8.40 కోట్లతో కొనుగోలు

ఎన్నికల వేళ స్వాధీనం చేసుకున్న అధికారులు

ఏడాదిగా స్టోరూముల్లో మూగనోము

● సచివాలయ సిబ్బందికిస్తే..

ప్రస్తుతం ప్రజలకు సేవలు అందిస్తున్న సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం తరఫున మొబైల్, సిమ్ము ఇవ్వలేదు. దీంతో వీరే సొంత నిధులతో కొనుగోలు చేయాల్సి వస్తోంది. సిమ్ రీచార్జి, డేటా రీచార్జి ఖర్చు కూడా సచివాలయ సిబ్బందే భరించాల్సి వస్తోంది. గతంలో వలంటీర్లు పనిచేస్తున్న రోజుల్లో సచివాలయ సిబ్బందికి మొబైల్ వాడకం తక్కువ. ఇప్పుడు వలంటీర్లను లేకపోవడంతో సచివాలయ సిబ్బందిపై పనిభారం పెరిగింది. దీంతో పని వేగంగా చేయాలంటే ఎక్కువ ర్యామ్ కలిగిన మొబైళ్ల అవసరం. డేటా ఖర్చు కూడా ఎక్కువే అవుతోంది. వలంటీర్ల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైళ్లను, సిమ్ కార్డులను సచివాలయాలకు అప్పగించి, గతంలోలా రీచార్జి ప్రభుత్వమే చేయించగలిగితే తమకు కొంత ఊరటగా ఉంటుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు.



ఇంత నిర్లక్ష్యమా!?

● వీధుల్లో చెత్తగా ఎన్నికల సామగ్రి

భారత రాజ్యాంగంలో రూపొందించిన ఎన్నికల ప్రక్రియ ఎంతో కఠిన నిబంధనలతో కూడి ఉంటుంది. కానీ, వాటి అమలులో మాత్రం అధికార యంత్రాంగం చేతులెత్తేస్తోంది. ఎన్నికలకు వినియోగించిన పత్రాలను, వాటి సామగ్రిని ఆత్మకూరు వీధుల్లో పడేశారు. సాధారణంగా ఆ సామగ్రిని ప్రత్యేక ప్యాక్ చేసి స్ట్రాంగ్‌రూమ్‌లలో భద్రపరుస్తారు. కానీ ఎన్నికల పత్రాలు, స్వస్తిక్ స్టాంపులు, లక్కతో సీలువేసి ఉన్న కవర్లు, ఇతర సామగ్రి సోమవారం పట్టణంలోని బేకరి సమీప వీధిలో పడవేసి ఉండటం గమనార్హం. సీల్ వేసి ఉన్న కవర్లను సైతం ఓపెన్ చేయ కపోవడం విశేషం. ఇవన్నీ 2019లో జరిగిన సాధారణ ఎన్నికలకు సంబంధించిన పత్రాలుగా తెలుస్తోంది.

- ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి)



ఆత్మకూరులో బేకరి సమీప వీధిలో పడేసిన ఎన్నికల సామగ్రి

నాడు రూ.100 కోట్లు

నేడు రూ.291 కోట్లు

● పెన్నా రక్షణ గోడకు పెరిగిన అంచనాలు

వైసీపీ హయాంలో ఓ నేత తన అనుయాయులకు కాంట్రాక్ట్‌ను కట్టబెట్టేందుకు తీసుకున్న తప్పుడు నిర్ణయం ఇప్పుడు ప్రభుత్వ ఖజానాకు భారీ చిల్లు పెడుతోంది. రూ.వంద కోట్లతో పూర్తి చేయాల్సిన పెన్నా నది రక్షణ గోడల నిర్మాణం, ఇప్పుడు రూ.291.90 కోట్లకు చేరింది. మట్టి కట్ట నిర్మాణం చేస్తే సరిపోయేదానికి కాంక్రీట్ వాల్‌ను తీసుకొచ్చి ప్రభుత్వానికి భారంగా పెట్టారు. పోనీ ఈ పనులైనా పూర్తవుతున్నాయా!? అంటే అదీనూ లేదు. నాలుగేళ్లయినా సగం కూడా పనులు పూర్తి కాలేదు. కాంట్రాక్టర్‌కు బిల్లులొచ్చినా పనుల్లో మాత్రం ఆశించిన పురోగతి కనిపించడం లేదు. ఈ లెక్కన చూస్తే పెన్నా రక్షణ గోడలు పూర్తవడానికి ఇంకెన్నేళ్లు పడుతుందోనన్న అనుమానం కలుగుతుంది.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)



భగత్‌సింగ్ కాలనీ వద్ద ఆగిన పెన్నా రక్షణ గోడ పనులు

పెన్నా రక్షణ గోడల నిర్మాణం వర్కుకు మొదట తెలుగుగంగ ప్రాజెక్ట్ అధికారులు టెండర్లు పిలిచారు. అయితే వైసీపీ నాయకుల ఒత్తిళ్లతో ఆ వర్కును రెగ్యులర్ ఇరిగేషన్ సర్కిల్‌కు బదిలీ చేశారు. ఎర్త్ బండ్ నుంచి కాంక్రీట్ వాల్స్‌కు ఎస్టిమేషన్లు రివైజ్ చేశాక రెండు కిలోమీటర్లు నిర్మించాల్సిన రక్షణ గోడ 630 మీటర్లకు తగ్గిపోయింది. రెండేళ్లలోపు పూర్తి చేయాల్సిన ఈ పనిని నాలుగేళ్లు గడుస్తున్నా 50 శాతం కూడా పూర్తి చేయలేదు. అయితే ఈ 630 మీటర్ల దూరం మాత్రమే నిర్మించి వదిలేస్తే ప్రయోజనం ఉండదు. ముంపు బారి నుంచి కాపాడాలన్న లక్ష్యం నెరవే రదు. దీంతో మిగిలిన 1.42 కిలోమీటర్లు కూడా ప్రొటెక్షన్ వాల్ నిర్మించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరిగేషన్ అధికారులు మిగిలిన దూరానికి మరో రూ.191.31 కోట్లు అవసరమవుతుందంటూ ఎస్టిమేషన్లు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు.

● పిలిచిన టెండర్ రద్దు చేశారు..!

పెన్నా నదిలో పోటెత్తిన వరద కారణంగా నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీ, జనార్దన్‌రెడ్డి కాలనీ, వెంకటేశ్వరపురం ప్రాంతాలు తరచూ ముంపునకు గురవుతున్నాయి. 2020, 2021 సంవత్సరాల్లో వరుసగా ఈ ప్రాంతాలు ముంపు బారిన పడ్డాయి. ఈ ప్రాంతాల పరిధిలో ఎర్త్ బండ్(మట్టి కట్ట)ను నిర్మిస్తామని అప్పట్లో ప్రభుత్వం ప్రకటించింది. ఈ ముంపు ప్రాంతానికి ఎగువ భాగాన కూడా ఎర్త్ బండ్‌నే నిర్మించి ఉండడంతో దిగువన కూడా అదే పద్ధతిలో బండ్‌ను నిర్మించాలని ఇరిగేషన్ అధికారులు ఎస్టిమేషన్లు రూపొందించారు. ఇందుకు సుమారు రూ.100 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ బండ్ నిర్మించే ప్రాంతంలో కొన్ని ఇళ్లు తొలగించాల్సి ఉండగా, ఆ కుటుంబాలకు పక్కనే నిర్మించిన టిడ్కో గృహాల్లో ఇళ్లు కేటాయించాలని భావించారు. ఇందుకు సంబంధించి 2021లో టెండర్లు పిలవగా ఓ కాంట్రాక్టర్ 13.37 శాతం లెస్‌కు వర్కును దక్కించుకున్నారు. అయితే వైసీపీ ముఖ్యనేతకు కావాల్సిన కాంట్రాక్టర్‌కు వర్కు దక్కకపోవడంతో అప్పట్లో మంత్రిగా పనిచేసిన ఓ ప్రజాప్రతినిధి ఈ టెండర్‌ను రద్దు చేయించారు. ఆ స్థానంలో కాంక్రీట్ వాల్స్‌ను తీసుకొచ్చి టెండర్ పిలవగా ఈ దఫా 3.55 శాతం ఎక్సెస్‌కు టెండర్ కట్టబెట్టడం గమనార్హం.

● ఎర్త్ బండ్ మంచిదేమో..!

వైసీపీ ప్రభుత్వంలో దోచిపెట్టే ఆలోచనతో కాకుండా ఎర్త్ బండ్‌ను నిర్మించి ఉంటే రూ.వంద కోట్లతో పని పూర్తయ్యేది. ఇప్పుడు ప్రభుత్వానికి రూ.191 కోట్ల భారం తగ్గి ఉండేది. ఇప్పటికి కూడా మించిపోయిందేమీ లేదంటూ ఇంజనీర్లు చెబుతున్నారు. కొత్తగా ప్రతిపాదిస్తున్న 1.42 కిలోమీటర్ల మేర ఎర్త్ బండ్ నిర్మించేందుకు అవకాశం ఉందని అంటున్నారు. పెన్నా బ్యారేజీ ఎగువ భాగంలోనూ ఎర్త్ బండే ఉందని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంక్రీట్ వాల్‌కు కొనసాగింపుగా ఎర్త్ బండ్‌ను నిర్మిస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. కాగా ఈ విషయంపై ఇరిగేషన్ ఎస్ఈ దేశానాయక్‌ను సంప్రదించగా పెన్నా ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణంలో మిగిలిన పనికి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు.

పంచాయతీల్లో గ్రామసభలు

సంగం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పంచాయతీల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అందులో భాగంగా సిద్ధీపురం గ్రామ పంచాయతీలో సర్పంచు బండ్ల ప్రసూన అధ్యక్షతన సమావేశం నిర్వహించి పంచాయతీ అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి శ్రీనివాసులురెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9008
వెండి కిలో ధర	రూ. 98,200
వెండి ఒక గ్రాము	రూ.101.20

పనులు చేస్తారా.. నీరు ఇస్తారా!?

- **నాన్‌డెల్టా రైతుల్లో సందేహం**
- **ప్రకటన కోసం ఎదురు చూపులు**

అనంతసాగరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఈసారి సోమశిల జలాశయం పరిధిలో నాన్‌డెల్టా రైతులకు రెండవ పంటకు నీరు ఇస్తారా.. లేక కాలువ విస్తరణ పనులు చేస్తారా.? అనే సందేహం నెలకొంది. ఈక్రమంలో అధికారుల నుంచి వెలువడే ప్రకటన కోసం రైతాంగం ఎదురుచూస్తోంది. ఇప్పటికే మొదటి పంట పూర్తయిన కొందరు రైతులు రెండవ సాగుకు సంసిద్ధమవుతున్న పరిస్థితి కనిపిస్తుండగా దిగుబడులు ఆశాజనకంగా రావంటూ మరి కొందరు మెట్ట పైర్ల సాగుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



పనులు పూర్తిచేయక సమగ్ర రూపం దాల్చని సోమశిల ఉత్తర కాలువ

ఆగిన విస్తరణ పనులు

ఉత్తర కాలువ సోమశిల నుంచి రాళ్లపాడు వరకు విస్తరించి వుంది. ప్రస్తుతం 780 క్యూసెక్కుల ప్రవాహానికి ఇబ్బందులు లేవు. సామర్థ్యాన్ని రెండింతలు చేసేలా 1,550 క్యూసెక్కులకు రూపకల్పన చేశారు. ఆదిశగా కాలువ పరిధిలో కొన్ని చోట్ల లోతు తీయడంతో పాటు, వెడల్పు పనులు చేశారు. లైనింగ్ పనులు చేయాల్సి ఉంది. అయితే కాలువ పనులు సమగ్ర రూపం దాల్చితే చివరి ఆయకట్టు వరకు నీటి ఇబ్బందులు ఉండవు. ఆ దిశగా చర్యలు తీసుకోవల్సిన అవసరం వుంది. ఇక గత వైసీపీ హయాంలో నామమాత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారు. కొంత భూసేకరణ సమస్య కూడా ఉంది. సమస్యలు కొలిక్కి తెచ్చి సామర్థ్యం పెంచితే అనంత సాగరం, మర్రిపాడు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, జలదంకి, కావలి, కందుకూరు ప్రాంతాల్లో స్థిర ఆయకట్టుతో పాటు అనధికారిక ఆయకట్టుకు నీరు అందించే వెసులుబాటు కలుగుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. ఇక దక్షిణ కాలువ పరిధిలో సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి. సమగ్రంగా పనులు చేయక రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ కాలువను కూడా అభివృద్ధి పరిస్తే భవిష్యత్తులో సమస్యలు ఉండవన్న భావన వ్యక్తమవుతోంది.

ఆశాజనకంగా నీటి నిల్వ

సోమశిల జలాశయంలో ఆశాజనకంగా నీటినిల్వ ఉంది. మొదటి పంటకు ఇబ్బంది లేకుండా యంత్రాంగం నీరిచ్చి సాగుకు ఉప క్రమించింది. దీంతో ఇటీవలే డెల్టాతో పాటు, నాన్ డెల్టాలో వరి కోతలు పూర్తయ్యాయి. డ్యాంలో ప్రస్తుతం 52 టీఎంసీలు నీరు నిల్వ ఉండగా రెండవ పంటకు నీరు ఇచ్చేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఐఏబీలో నిర్ణయిస్తాం : వెంకటరమణరెడ్డి ఎస్ఈ

రెండవ పంట నీటి కేటాయింపులు ఐఏబీలో అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయించడం జరుగుతుంది. ఈనెల 17న మీటింగ్ జరుగనుంది. ఆసమయంలో తీసుకున్న కేటాయింపుల మేరకు నీరు ఇస్తాం.

అణగారిన వర్గాల ఆరాధ్యుడు అంబేడ్కర్



ఆత్మకూరు: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు



సంగం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న తహసీల్దారు సోమ్లానాయక్ తదితరులు



ఉదయగిరి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల ఆరాధ్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని పలువురు అధికారులు, నేతలు పేర్కొన్నారు. ఆయన జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ టీడీపీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయ భాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. బిజెపి నేతలు కుడు ముల సుధాకర్‌రెడ్డి కరటంపాటి సుధాకర్, కంది మల్లికార్జునరెడ్డి, సున్న సంతోషకుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వ హించారు.

మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి గంగాధర్ ఎస్‌ఐలు షేక్ జిలాని, సాయిప్రసాద్, పోలీసులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి ఐజాక్ ప్రవీణ్, సిబ్బంది, రవాణశాఖ కార్యా లయంలో ఎంవిఐ రాములు, సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో సీహెచ్ అనంతలక్ష్మీ, కె చలపతి, ఉపాధ్యాయులు, అంబేడ్కర్‌కు నివాళులు అర్పిం చారు. కరటంపాడు, చెర్లోయడవల్లిలో దళిత నేతలు, ఉద్యోగులు నివాళులు అర్పించారు.

● **సంగం:** స్థానిక తహసీల్దారు కార్యాలయం బయట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దారు సోమ్లా నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్‌ఐ రాజేష్ సంగం జాతీయ రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రయణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో గాంధీజనసంఘం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిల్లు, నోట్‌బుక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు టి కృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

● **అనంతసాగరం:** మండలంలోని సోమశిల, అనంత సాగరం గ్రామాల్లో బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

● **ఏఎస్ పేట:** అనుమసముద్రం గ్రామంలోని వినాయక సెంటర్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆటల పోటీలట నిర్వహించి బహుమతులు అందించారు.సచివాలయం, పలు కార్యాలయాలు, కాలనీలలో వేడుకలను నిర్వహించారు.

● **కలువాయి :** అంబేడ్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో కలువాయి బస్టాండులోని అంబేడ్కర్



వరికుంటపాడులో కేకు కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న అధికారులు, నాయకులు

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏడీపీయస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిజమాల ప్రసాద్, దండు పెంచలయ్య, గొల్లపల్లి నరసయ్య, రేవూరి శ్రీనివాసులు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

● **ఉదయగిరి:** స్థానిక అంబేడ్కర్ భవన్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెంచురామయ్య అతిథిగృహంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అకడమిక్ మేటర్స్ ఇన్‌చార్జి కిషన్‌తేజ, అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ అధికారి అశోక్‌కుమార్, బీజేపీ కార్యాలయాల్లో మండల అధ్యక్షురాలు విజయలక్ష్మీ, సీనియర్ నాయకుడు ఆవుల రోశయ్య యాదవ్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, ఎంపీడీవో అప్పాజీ, ఈవో షేక్ కరీముల్లా, ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, బాలగురవయ్య, నాయకులు బయ్యన్న, ఓబులరెడ్డి, రియాజ్, నల్లిపోగు రాజా, యస్దాన్, దస్తగిరిఅహ్మద్, సర్ఫుద్దీన్, ఫద్స్ రమణయ్య, శ్రీకుర్తి రవీంద్రబాబు పాల్గొన్నారు.

● **దుత్తలూరు:** స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లికార్జున, పంచాయతీ కార్యాలయంలో యనమల సుబ్బమ్మలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీముల్లా, టీడీపీ నాయకులు చీదర్ల మల్లికార్జున, వార్డుసభ్యులు సుబ్బారెడ్డి, చిన్నపురెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **వరికుంటపాడు (ఉదయగిరి రూరల్):** వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి, తోటలచెరువుపల్లి తదితర గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, దళిత సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

● **సీతారామపురం:** మండలంలోని అన్ని ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలు, పాఠశాలల్లో అంబేడ్కర్ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యా లయం ఆవరణలో జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి జాషువా ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల లక్ష్మీప్రవీణ, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాబు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మండల మాజీ కన్వీనర్ చెన్నకేశవులు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కలివెల జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జిల్లా బీసీ కార్యనిర్వాహక ఆధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు, జిల్లా తెలుగు యువత నాయకుడు సింగాల నాగేశ్వరరావు, తోట మనోజ్‌బాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఘటిక సిద్దేశ్వరస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సతీమణి



ఇష్టకామేశ్వరిదేవికి పూజలు చేస్తున్న కాకర్ల లక్ష్మీ ప్రవీణ

సీతారామపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఘటిక సిద్దేశ్వరస్వామి సమేత ఇష్టకామేశ్వరి దేవి ఆలయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి లక్ష్మీప్రవీణ సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయంలో బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై ప్రచారం నిర్వహిస్తున్న సభ్యులు

సంగం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగారెడ్డిపాళెం, పడమటిపాళెం, గాంధీజనసంఘం, తలుపూరుపాడు గ్రామాల్లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలను పంపిణీ చేశారు.

చెరువుకట్ట అభివృద్ధి పనుల ప్రారంభం




చెరువు కట్ట అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రైతులు

సంగం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తలుపూరుపాడు చెరువు కట్ట అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. నీటి సంఘం అధ్యక్షుడు షేక్ బాబు అభివృద్ధి పనులకు పూజలు చేశారు. అనంతరం చెరువు కట్టకు ఇరువైపులా ముళ్ల కంపలు తొలగించారు.

ఆర్టీసీ బస్సులో యువకుడి మృతి

సంగం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ యువకుడు బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్టీసీ బస్సులో నెల్లూరుకు వెళ్తుండగా మార్గమధ్యంలో సంగం వద్ద మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు అనంతసాగరం మండలం రేవూరుకు చెందిన ప్రశాంత్ (30) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకుని మెరుగైన వైద్యం కోసం ఆర్టీసీ బస్సులో నెల్లూరుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో సంగం కూడలికి వచ్చేటప్పటికి ఆరోగ్యం పూర్తిగా విషమించింది. దీంతో బస్సులో నుంచి యువకుడ్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో బంధువులు విషాదంలో మునిగిపోయారు.

కనుల పండువగా సంగమేశ్వరుడి కల్యాణం



సంగమేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సంగం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంగమేశ్వరాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సంగమేశ్వరస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆనవాయితీ ప్రకారం తరుణవాయి గ్రామస్థులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలతోపాటు మంగళసూత్రం, కల్యాణ సామగ్రిని అందచేశారు. ఈసందర్భంగా ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపంలోకి చేర్చి వధువరులుగా అలంకరించి వేదపండితుల మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల నడుమ కల్యాణం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు భక్తులు కానుకలను అందచేశారు. కల్యాణం అనంతరం స్వామి, అమ్మవార్లను గజ వాహనంపై ఉంచి గ్రామం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు సంగమేశ్వరస్వామి అశ్వ వాహన గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను అశ్వ వాహనంపై సంగం పుర వీధుల్లో ఊరేగించారు.

వేడుకగా వసంతోత్సవం

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు సోమవారం వసంతోత్సవంతో ముగిశాయి. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు, యువత వసంతం చల్లుకుంటు గ్రామోత్సవం చేపట్టారు. రాత్రి అలకలతోపు కార్యక్రమం నిర్వహించారు.

అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమా దాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీ సర్ కె శ్రీనివాసరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వార్ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు షేక్ నజీర్, అగ్నిమాపక దళ లీడింగ్ ఫైర్‌మెన్లు ఏనరసయ్య, ఏ సుధాకర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మకూరు: గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు.

● ఉదయగిరి : స్థానిక అగ్నిమాపక శాఖా కార్యాలయంలో ఇన్‌చార్జి ఫైర్ అధికారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం ఉదయగిరి అటవీ శాఖాధికారి బీఎస్ కుమారరాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా అగ్నిప్రమాదాల్లో అశువులుబాసిన ఉద్యోగులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్య పరిష్కరించండి

పట్టణంలోని స్టేట్‌పేట, మంగళగిరి, ఎస్టీ కాలనీల్లో నెలకొన్న లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఆయా ప్రాంత వాసులు కోరారు. ఆయా ప్రాంతాల్లో సుమారు 150 కుటుంబాల వారు నివసిస్తున్నారని, నిత్యం లోఓల్టేజీ సమస్యతో ఫ్యాన్‌లు తిరగక, బల్బులు వెలగక ఇబ్బందులు పడుతున్నామన్నారు. లోఓల్టేజీతో గృహోపకరణాలు సైతం కాలిపోతున్నాయని పలువురు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుల అరెస్ట్

● **పాతకక్షలతోనే యువకుడిని హతమార్చారు**

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పాతకక్షల నేపథ్యంలోనే తొమ్మిదిమంది యువకులు ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. నెల్లూరులోని ప్రగతి నగర్‌లో జరిగిన ఈ హత్య కేసులో నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి కత్తులు, బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు, ప్రకాశం జిల్లా పామూరు మండలం తిరగలదిన్నెకి చెందిన మాధవ్-జ్యోతి దంపతులు. వారికి వాసు(23), వాసవి సంతానం. మాధవ పదకొండేళ్లకిందట ఉపాధి కోసం నెల్లూరుకి వచ్చారు. ప్రగతినగర్ ఏ బ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు. వాసు కారుడ్రైవర్‌గా పనిచేస్తూ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆయనకు పలువురితో గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 9న ఆయన ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి ఏడుగంటల సమయంలో తండ్రికి ఫోన్ చేసి ఆలస్యంగా ఇంటికి వస్తానని చెప్పాడు.

● **హత్యకు పురిగొల్పిన పాతకక్షలు**

వాసుకి పొదలకూరురోడ్డు లేక్‌వ్యూ కాలనీకి చెందిన కాకర్ల వినయ్‌కు పాతకక్షలున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద వాసు ఉండడాన్ని గమనించిన వినయ్ బైక్‌లో ఎక్కించుకొని 9వతేదీ అర్ధరాత్రి దాటాక ప్రగతినగర్ ఏ బ్లాక్ వద్దకు తీసుకువచ్చాడు. అప్పటికే ముందుగా అనుకున్న పథకం ప్రకారం వెంగళరావునగర్ సీ బ్లాక్‌కు చెందిన కంచర్ల బాలమణికంఠ, బుజబు జనెల్లూరు నేతాజీ కాలనీకి చెందిన ఎద్దల ఛత్రపతి అలియాస్ లోకేష్, బుజబుజ నెల్లూరుకు చెందిన ఆలి వెంకటతేజ, పొదలకూరు రోడ్డు జేవీఆర్ కాలనీకి చెందిన నల్లమాకల సంతోష్, ప్రగతినగర్ ఏ బ్లాక్‌కు చెందిన షేక్ ముక్తియార్, ప్రగతినగర్ బీ బ్లాక్‌కు చెందిన షేక్ సల్మాన్, కసుమూరు దర్గా సెంటర్‌కు చెందిన షేక్ తౌహీద్, వెంగళరావు నగర్ సీ బ్లాక్‌కి చెందిన షేక్ ఆదిల్ కత్తులతో సిద్ధంగా ఉన్నారు. తొమ్మిది మంది కలిసి వాసును కత్తులతో పొడిచి హత్య చేశారు. మృతదేహాన్ని బైక్‌పై ఎక్కించుకొని వెంగళరావునగర్ సమీపంలోని చెరువులో పూడ్చిపెట్టేందుకు యత్నించారు. అక్కడ జనసంచారం ఉండటంతో ప్రగతినగర్ పదో వీధి చెరువు సమీపంలోని చెత్తకుప్పల్లో పడేశారు. మృతదేహం ఎవరికీ కన్పించకుండా ఉండేందుకు పెద్ద చెత్తమూటను పైన వేసి అక్కడ నుంచి పరారయ్యారు. 10వతేదీ ఉదయం స్థానికులు చెత్తకుప్పలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి దర్గామిట్ట పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో మృతుడి స్నేహితులు లోకేష్, బదుల్లాలు విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు తెలియజేశారు. నగర డీఎస్పీ పీ. సింధుప్రియ, దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ రోశయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి మాధవ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రోశయ్య సాంకేతికత ఆధారంగా నిందితులను గుర్తించారు. సోమవారం నగరంలోని బట్వాడిపాలెం సెంటర్ సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రెండు మోటారు సైకిళ్లు, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దుప్పిని చంపిన వ్యక్తి అరెస్ట్

నెల్లూరు (వెంకటేశ్వరపురం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : దుప్పిని చంపిన కేసులో సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన సాయిరామ్‌ను అరెస్ట్ చేసినట్లు డీఎఫ్‌వో మహబూబ్‌బాషా తెలిపారు. నగరంలోని నిప్పో కూడలి వద్ద గల జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాయిరామ్ దుప్పిని వేటాడి చంపి, మాంసాన్ని తన నివాసంలో ఉంచగా, అందిన సమాచరం మేరకు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వన్యప్రాణులను చంపితే కఠిన చర్యలు తప్పవని డీఎఫ్‌వో హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు రేంజర్ మాల్యాద్రి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

ఉదయగిరి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసరిపల్లి గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై తేనేటీగలు దాడి చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. గ్రామానికి సమీపంలో గల నీటికుంటలో సుమారు 80 మంది కూలీలు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. కుంట ప్రాంతంలో దట్టంగా ముళ్లకంప అల్లుకుని ఉండడంతో దానిని తొలగించేందుకు నిప్పుపెట్టారు. దీంతో ఆ ప్రాంతంలో పొగ కమ్ముకోవడంతో పొదల్లో ఉన్న తేనేటీగలు ఒక్కసారిగా లేచి కూలీలపై దాడి చేయడంతో పది మంది గాయపడ్డారు. వారిని క్షేత్ర సహాయకుడు సయ్యద్ యూనస్ చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

అప్పు చెల్లించమన్నందుకు దాడి

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): అప్పుగా తీసుకున్న నగదును చెల్లించమన్నందుకు తనపై దాడి చేశారని ఓ మహిళ నెల్లూరు రూరల్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు. సాదా వారిపాళెంలో నివాసముంటున్న సాదా అరుణ, కళ్యాణ్‌కు కొన్ని రోజుల క్రితం రూ. 4లక్షలు అప్పుగా ఇచ్చింది. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆమె కోరింది. దీంతో అతను, అతడి భార్య, అత్త కలిసి దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ చెప్పారు.

ఉదయగిరిలో 8 సవర్ల బంగారం అపహరణ

ఉదయగిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి పట్టణంలోని మంగళకట్టవీధిలో ఓ నివాసంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భార్యాభర్తలైన షేక్ ఆదాంసా, హబీబున్నీసాలు ఆదివారం దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో బంధువు చనిపోవడంతో ఇంటి దగ్గర కుమారుడు మహ్మద్‌హసీన్‌ను ఉంచి వెళ్లారు. అతను స్నేహితులతో కలిసి ఆడుకునేందుకు ఇంటిబయట తాళం వేసి బయటకు వెళ్లాడు. కాగా, రాత్రికి ఆదాంసా, హబీబున్నీసాలు ఇంటికి చేరుకున్నారు. సోమవారం ఉదయం బీరువా తాళం తీసిన హబీబున్నీసా లాకర్ తాళం బయట కనిపించడంతో ఆందోళనకు గురైంది. దీంతో వెంటనే లాకర్‌ను పరిశీలించగా అందులో ఉండాల్సిన ఎనిమిది సవర్ల బంగారు నక్లెస్, నల్లపూసల దండ, మాటీలు, ఉంగరం కనిపించకపోవడంతో చోరీ జరిగిందని నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్‌ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శీను సిబ్బందితో కలిసి ఆ నివాసాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఊరెళ్లి వచ్చేలోగా చోరీ

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఇంటికి తాళమేసి ఊరెళ్లి వచ్చేలోపు చోరీ జరిగినట్లు నగరంలోని నవలాకులతోట ద్వారకానగర్ నివాసి కాసుల ఉమామహేశ్వరరావు నెల్లూరు రూరల్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు. శనివారం ఉదయం ఊరెళ్లి, ఆదివారం సాయంత్రం తిరిగి వచ్చేసరికి తన ఇంట్లోని బీరువాలో ఉన్న నాలుగు సవర్ల బంగారు ఆభరణాలు, పావు కిలో వెండి పూజాసామగ్రి చోరీకి గురైందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

జీజీహెచ్‌లో 20 కిలోల క్యాన్సర్ కణితి తొలగింపు

నెల్లూరు (వైద్యం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని జీజీహెచ్‌లో సోమవారం అరుదైన శస్త్రచికిత్స జరిగింది. ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వరుణ్‌ప్రకాష్ మాట్లాడారు. నగరంలోని రామచంద్రాపురానికి చెందిన చారమ్మ (44) తీవ్ర కడుపు నొప్పి, ఇతర సమస్యలతో ఆసుపత్రికి వచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించగా, కడుపులో క్యాన్సర్ కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే బాధితురాలికి శస్త్రచికిత్స నిర్వహించగా కడుపులో 20 కిలోల కణితి ఉన్నట్లు గుర్తించి దాన్ని తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుంటున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నిగ్ధా, డాక్టర్ మాధురి, డాక్టర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 420

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కావలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలో కావలి నియోజకవర్గం రెండో స్థానంలో ఉందని, అందుకు ఇక్కడి ప్రజలు సీఎం చంద్రబాబు నాయుడికి రుణపడి ఉంటారని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 26 మంది లబ్ధిదారులకు రూ.30,49,714 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం ఇప్పటి వరకు 552 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 354 మందికి రూ.3,50,59,206 అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, కండ్లగుంట మధుబాబు నాయుడు, గుంటపల్లి రాజకుమార్ చౌదరి, జ్యోతి బాబూరావు, తటవర్తి వాసు, తిరువీధి ప్రసాద్, శానం హరి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ట్రాక్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

వలేటివారిపాలెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) : వలేటివారిపాలెం, పోకూరు, శాఖవరం పంచాయతీల్లో చెత్త తరలించేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.18.60 లక్షలతో కొనుగోలు చేసిన 3 ట్రాక్టర్లను సోమవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్రదేవ్, తహసీల్దారు అబ్దుల్‌అమీద్, నాయకులు పరిటాల భాస్కరరావు, కాకుమాను అంజనేయులు, కొంకా రమేష్, గుత్తా కొండయ్య, నవ్వులూరి రాజారమేష్, ప్రెగడ శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, వడ్లమూడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్, ట్యాబ్‌ల బహూకరణ

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సోమవారం నిర్వహించిన ప్రతిభ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన 4వ తరగతి విద్యార్థిని దగ్గు జన్య గ్రాండ్ బహుమతిగా ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా 8వ తరగతి విద్యార్థిని కోటి చెల్సియాహర్షల్ ప్రథమ బహుమతిగా ట్యాబ్‌ను దక్కించుకున్నారు. వీరికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ. సురేష్, వై.అనిల్‌కుమార్, జీ. శ్రీనివాసరావు, సురేష్‌నాయుడు పాల్గొన్నారు.

ఇస్కపల్లి అభివృద్ధికి సమష్టి కృషి

అల్లూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) : ఇస్కపల్లి అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. మండలంలోని ఇస్కపల్లిలో సోమవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొందరికి ఉపాధిహామీ జాబ్ కార్డులు రద్దవుతున్నాయని, అలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఈవోపీఆర్డీ పెంచల వీరేంద్ర మాట్లాడుతూ జాబ్‌కార్డులు కలిగిన లబ్ధిదారులు తరచూ పనులకు వెళ్లాలని, లేని పక్షంలో జాబ్‌కార్డులు రద్దు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, సర్పంచు పాటి రంజిత్, స్థానిక నాయకులు కొండూరు పాలుశెట్టి పాల్గొన్నారు.

నేటి నుంచి ఉప్పుటూరి కాంప్లెక్స్‌లో ఎస్బీఐ సేవలు

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌ను పీఆర్ ఆఫీసు పక్కన హాస్పిటల్ బైపాస్‌లో ఉన్న ఉప్పుటూరి కాంప్లెక్స్‌లోకి మార్పు చేసినట్లు బ్రాంచ్ చీఫ్ మేనేజరు శ్రీనివాస్‌కళ్యాణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి ఉప్పుటూరి కాంప్లెక్స్ నుంచే ఖాతాదారులకు అన్నిరకాల సేవలు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

కోలాహలంగా పాఠశాల వార్షికోత్సవం

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గౌతమ్ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం రాత్రి వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాలడుగు శ్రీనివాసులు, కరస్పాండెంట్ మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోతురాజుమిట్ట వద్ద నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గుర్రంవారిపాలెం ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రంవారిపాలెం, పోతరాజుమిట్ట ప్రాంతం, వరపర్లపాలెం, అజ్మల్‌హుస్సేన్ హాస్పిటల్ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

చుండి గ్రావెల్ రోడ్డుకు ప్రతిపాదనలు

వలేటివారిపాలెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకభూపాలపురం నుంచి చుండి గ్రామానికి సుమారు 4 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు కోసం ఉన్నతాధికారులకు పంపించినట్లు పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● అట్టహాసంగా జయంతి వేడుకలు ● కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు దగుమాటి, ఇంటూరి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు, అధికారుల ఘన నివాళి



వలేటివారిపాలెం : బడేవారిపాలెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు



కావలి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, టీడీపీ నేతలు

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏపీడీ అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో దార్శనికతతో రాజ్యాంగ రచన చేశారని, దానితో నేడు సమాజంలో క్రమక్రమంగా అసమానతలు తొలగుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ, అయ్యన్న, నాగభూషణం, ఆర్. బ్రహ్మానందం తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు పోకూరి మాలకొండయ్య, బూసి సురేష్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్ర హం వద్ద నివాళులర్పించారు. వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని బడేవారిపాలెం, పోకూరు, అయ్యవారిపల్లె, వలేటివారిపాలెం, శాఖవరం తదితర గ్రామాల్లో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బడేవారిపాలెం, వలేటివారిపాలెం గ్రామాల్లో వేడుకల్లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ అబ్దుల్‌అమీద్, ఎంపీడీవో నరేంద్రదేవ్, నాయకులు మాదాల లక్ష్మీనరసింహం, దార్ల కోటేశ్వరమ్మ, సాదు శ్రీలత, వలేటి నరసింహం, వలేటి శ్రీధరనాయుడు, కాకుమాను హర్ష, తదితరులు పాల్గొన్నారు.

కావలిటౌన్ : అంబేడ్కర్ మార్గదర్శకులని ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక అంబేడ్కర్ వద్ద విగ్రహ వ్యవస్థాపక కమిటీ కార్యదర్శి జ్యోతి బాబురావు పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియా వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి బాబురావును సత్కరించారు. కార్యక్రమంలో నేతలు ఎల్లంటి వెంకటేశ్వర్లు, మేడికొండ సుకుమార్, వెల్లూరి కిరణ్, మొగిలి కల్లయ్య, పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీ భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముసునూరులోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంధం ప్రసన్న, కుందుర్తి కామయ్య, కనమర్లపూడి నారాయణ పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఆసుపత్రి వద్ద ప్రభాకర్‌నాయుడు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లేళ్లపల్లి సురేష్‌బాబు, సీపీఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య, సీఐటీయు కార్యదర్శి కృష్ణమోహన్‌లు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో యువత రక్తదానం చేసి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ పాల్గొన్నారు.



కందుకూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నేతలు

కావలి రూరల్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి, అగ్నిమాపక కేంద్రంలో ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ జి.ప్రభాకర్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌరవరంలో ఇండ్ల సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు జరుగుమల్లి జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : టీడీపీ ఆధ్వర్యంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అల్లూరు పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, కృష్ణచైతన్య, పలగాటి శ్రీనివాసులురెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసులు రెడ్డి, రాయి నాయుడు, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే దళిత సంఘాల ఆధ్వర్యంలో పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహాన్ని సుందరంగా అలంకరింపజేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేడ్కర్ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, పప్పు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం : లింగసముద్రం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన డాక్టర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, ప్రముఖ కవి, మాజీ సర్పంచు యు నాగేశ్వరరావులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పులి రాఘవులు, నాయకులు గాలంకి ప్రసాద్, అడపా రంగయ్య, అడపా నర్సయ్య, ఎలిపాలి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎం మాధవరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి కాలనీ యువకులు పూలమాల వేసి నివాళి అర్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సీతామహాలక్ష్మీ, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పెదపవని, ముత్యాలపాడు, అన్నెబోయినపల్లి తదితర గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు.



అల్లూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీద గిరిధర్, టీడీపీ నాయకులు



కలిగిరి : ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటంతో నిర్వహిస్తున్న ర్యాలీ

కొండాపురం : సాయిపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చల్లా చినమాలకొండయ్య, వింతా గోపాల్‌రెడ్డి, తిమ్మారెడ్డి రవీంద్రరెడ్డి, సోమినేని రవీంద్రబాబు, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు బజారు కూడల్లోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంఈవోలు తమ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైద్యుడు కొర్రా చంద్రశేఖర్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో హ్యూమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు డి.సునీల్, దళిత నేతలు ఎస్.మల్లి, బీ.రవిచంద్ర, ఎంమార్పీఎస్ నేత పీ.శీనయ్య, టీడీపీ నేత ఎం.నాగేశ్వరరరావు, బీజేపీ నేత వీరాలశ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎల్.సురేష్‌బాబుచే కేక్‌కట్ చేయించి భోజపంపిణీ చేశారు.

కలిగిరి : మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలో ఎస్సీ కాలనీ నుంచి అంబేడ్కర్ భారీ చిత్రపటంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం, గ్రామ సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమాల్లో ఎంపీడీవో ప్రత్యూష, కార్యదర్శి రవిచంద్ర, సర్పంచు రాగి దివ్య, ఉపసర్పంచు పాలూరు కొండారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాడు : మండలంలోని 12 పంచాయతీల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉలవపాడు అంబేడ్కర్ నగర్‌లోని యువత, మహిళలు భారీగా బాణాసంచా, డీజే, డప్పు వాయిద్యాలతో అంబేడ్కర్ చిత్రపటాన్ని గ్రామోత్సవం నిర్వహించి ఉత్సవంలా జరుపు కున్నారు.

ఆక్రమిత స్థలంలో షాపులకు

పెంచిన పన్ను తగ్గింపు

● ఎమ్మెల్యే ఆదేశాలతో దిగివచ్చిన మున్సిపల్ అధికారులు

కావలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకునే వారికి మున్సిపల్ అధికారులు పెంచిన పన్నులను సగానికి సగం తగ్గించారు. పర్మినెంట్ దుకాణాల ముందు స్థలాల్లో వ్యాపారం చేసుకునేవారికి తాత్కాలికంగా పన్ను నిలిపి వేశారు. మున్సిపల్ ఆదాయం పెంపొందించుకునే క్రమంలో ఆక్రమిత స్థలంలో షాపులకు ఆక్రమణల స్థలాల విస్తీర్ణం ఎక్కువ చూపించి గతం కన్నా రెట్టింపు పన్ను వేస్తూ నోటీస్‌లు ఇచ్చారు. దీంతో బాధితులు లబోదిబో మంటూ ఆ నోటీస్‌లు పట్టుకుని మున్సిపల్ కార్యాలయానికి, రాజకీయ నాయకుల వద్దకు పరుగులు తీశారు. తాము రోజంతా రోడ్ల మీద వ్యాపారం చేసుకుంటే వచ్చే రూపాయి మీకు కట్టితే తాము ఎలా బతకాలని గగ్గోలు పెట్టారు. ఇదిలా ఉంటే దుకాణాల ముందు కొంత ముందుకు వచ్చిన ఆక్రమణదారులకు కూడా పన్నులు వేసి వసూలుకు దిగటంతో వారు కూడా వేలకు వేలు పెట్టి దుకాణాలు అద్దెకు తీసుకుంటే తమ దుకాణాల ముందు స్థలానికి కూడా ఆక్రమణల పేరుతో పన్నులు వేయడంపై వారు కూడా అధికారులు, రాజకీయనాయకుల మీద ఒత్తిడి పెంచారు. దీంతో ఈ విషయం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందిస్తూ పెంచిన ఆక్రమణల పన్నులను తగ్గించి గతంలో ఎలా పన్నులు వేశారో అలాగే కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు దిగి వచ్చి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పెంచిన పన్నులను తగ్గించి పాత పన్నులనే వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే దుకాణాల ముందు ఆక్రమణలకు తాత్కాలికంగా పన్నుల వసూళ్లను పూర్తిగా నిలిపి వేయాలని సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.



ఆర్వోబీ వంతెన కింద ఆక్రమిత స్థలంలో ఏర్పాటు చేసిన మెకానిక్ షాపులు

● ఆక్రమిత స్థలాలకు లీజు హక్కులు

కావలి పట్టణంలో కొందరు వైట్ కాలర్లు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని వాటిని మరొకరికి లీజ్‌కు ఇచ్చి సొంత స్థలాలుగా నెలవారి అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. చోటా నాయకులకు ఇది పెద్ద వ్యాపారంగా మారింది. అయితే రోడ్ల మార్జిన్‌లలో, ప్రభుత్వ స్థలాలలో వ్యాపారాలు చేసుకునే వారికి గత్యంతరం లేక లీజ్‌కు తీసుకోక తప్పలేదు. దీంతో మున్సిపల్ అధికారులు ఆక్రమణలలో వ్యాపారాలు చేసుకునేవారిని గుర్తించి మధ్య లీజ్‌దారులు లేకుండా వ్యాపారాలు చేసుకునే వారికే ఆ స్థలాపై హక్కులు కల్పించేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ స్థలాలలో ఆక్రమణలలో ఎవరు ఉన్నారో వారి పేరు మీదనే ఆక్రమణ పన్నులు వేసి రసీదు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అద్దెకు ఇచ్చేవారికి ఆ స్థలాలపై హక్కులు లేకుండా ఆక్రమణలో ఉన్న వారికే హక్కులు కల్పించాలని చెప్పారు. దీంతో ప్రభుత్వ స్థలాలను లీజ్‌కు తీసుకుని వ్యాపారం చేసుకునే వారికి కూడా దళారుల బెడద నుంచి కొంత ఊరట లభించింది.

వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారామ కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్ద బజారు కోదండరామస్వామి ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్యులు, మహిళలు కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరుకాగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మురారిశెట్టి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం



కరపత్రాలు, గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కావలి రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కావలి అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్రిమాపక వారోత్సవాల ప్రారంభించారు. ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ జి.ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.రమణయ్య పాల్గొన్నారు. అనంతరం కరపత్రాలు, గోడపత్రికలు ఆవిష్కరించారు. విధినిర్వహణ లో అసువులు బాసిన సిబ్బందికి నివాళులర్పించారు. ఏదైనా ప్రమాదం సంభవించినపుడు తక్షణం 101, 112, 08626-243101, 9963734286కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వైభవంగా రాములోరి రథోత్సవం

కలిగిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోదండరామస్వామి ఆలయంలో ఐదు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు సోమవారం రథోత్సవంతో ముగిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జై శ్రీరామ్ నినాదాలతో స్వామివారికి రథంలో గ్రామోత్సవం నిర్వహించగా గ్రామస్తులు కాయ, కర్పూరంతో స్వామివారికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



కమ్మవారిపాలెంలో కోదండరాముడి రథోత్సవం

కందుకూరులో భారీ చోరీ

కందుకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవీకాలనీలో ఓ ఇంట్లో భారీగా నగలు, నగదు చోరీ అయ్యాయి. మోటుమర్రి సురేంద్రకుమార్ కుటుంబసభ్యులతో కలిసి దైవదర్శనం కోసం శ్రీశైలం వెళ్లారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత దొంగలు ఇంటి తలుపు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువా పగలగొట్టి నగలు, నగదు అపహరించారు. సోమవారం ఉదయాన్నే ఇంటికి వచ్చిన సురేంద్రకుమార్ కుటుంబసభ్యులు దొంగతనం జరిగినట్లు గుర్తించి లబోదిబోమన్నారు. 15 సవర్ల బంగారం, 6 కిలోల వెండి, రూ.3 లక్షల నగదు చోరీ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గేటెడ్ కమ్యూనిటీగా నిర్మించి ఉన్న వాసవీకాలనీకి కట్టుదిట్టమైన భద్రతతోపాటు వాచ్‌మన్ కూడా ఉంటున్నందున ఆ కాలనీలోనే చోరీకి దొంగలు తెగబడటం పట్ల భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.



ఇంట్లో బీరువాల్లోని చీరలు, ఇతర వస్తువులను చెల్లాచెదురుగా పడేసిన దొంగలు

మహనీయుల విగ్రహాలను

త్వరలో ప్రారంభిస్తాం : మాలేపాటి

దగదర్తి (బిట్రగుంట), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): దగదర్తి మండలం వెలుపోడు సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుల విగ్రహాల పనులను పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. సోమవారం తన సోదరుడు, ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడుతో కలసి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు గుర్తుండేలా మహనీయుల విగ్రహాలను మాలేపాటి కుటుంబ సభ్యులం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతకు ముందు మాలేపాటి స్వగృహంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన నిరుపేదలకు సిమెంటు రేకులు, సిమెంటు అందచేశారు. అందరికీ భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కే.కృష్ణ, రమణమ్మ, పరంధామయ్య, పెంచలయ్య, గోపాల్, నాగేశ్వరరావు, మనోహర్, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలను పరిశీలిస్తున్న మాలేపాటి సోదరులు

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

భావోద్వేగాలు నిండిన చిత్రం



- ప్రదీప్ చిలుకూరి

'రాజా చెయ్యివేస్తే' ఫేమ్ ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బేనర్‌పై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈనెల 18న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. "కల్యాణ్‌రామ్‌తో ఓ మాస్ సినిమా చేద్దామని ఆలోచిస్తున్న సమయంలో ఓ ఆసక్తికరమైన ఐడియా పుట్టింది. వెంటనే ఆ లైన్‌ను కల్యాణ్‌రామ్‌కు చెబితే, ఆయనకు నచ్చింది. కానీ, అందులో తల్లి పాత్రలో విజయశాంతి నటిస్తేనే ముందుకు వెళ్దామని చెప్పారు. విజయశాంతికి కూడా తన పాత్ర నచ్చడంతో అంగీకరించారు. ఈ సినిమాలో క్లైమాక్స్ కీలకం. ఓ తల్లి కోసం తనయుడు ఏం చేసినా తక్కువే అని చూపించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. 'అమిగోస్', 'డెవిల్' లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసిన తర్వాత కల్యాణ్‌రామ్ చేసిన పూర్తి స్థాయి యాక్షన్ చిత్రమిది. భావోద్వేగాలు, అద్భుతమైన పోరాట ఘట్టాలు గల ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకూ నచ్చుతుంది. కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. తప్పకుండా విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిస్తుంది

- సంపత్‌నంది



దర్శకుడు సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రానికి సంపత్ నంది కథను అందించి సమర్పకుడిగా వ్యవహరించారు. అశోక్ తేజ దర్శకత్వంలో మధు నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు సంపత్‌నంది. "ఈ సినిమా మొదటి భాగం తీస్తున్నప్పుడు పార్ట్ 2 గురించి ఆలోచించలేదు. కానీ చివరలో లీడ్ అయితే ఇచ్చాం. మొదటి భాగంలో హెబ్బా క్యారెక్టర్ సినిమాకే ప్లస్ అయ్యింది. అందుకే ఇందులో దుష్టశక్తితో పోరాడేందుకు ఓ బలమైన ఫీమేల్ క్యారెక్టర్ ఉంటే బాగుంటుందని పించి తమన్నా పాత్రను సృష్టించాం. ఓ ఆత్మకు, సూపర్ నేచురల్ పవర్స్‌కు మధ్య జరిగే ఆసక్తికరమైన పోరు ఈ సినిమా కథాంశం. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతిని పంచుతుంది. ఈ కథను రాసేందుకు చాలా పరిశోధన చేశాం. శివశక్తి, నాగసాధువులుగా మారతారని, శివాలయాలను శుద్ధి చేస్తారని.. ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆ క్రమంలోనే ఈ సినిమాలో శక్తిమంతమైన నాగ సాధు పాత్ర తయారైంది. తమన్నా ఇందులో తన లుక్ కోసం చాలా శ్రమించారు. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ అధికంగా ఉంటుంది. ఆ విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. దర్శకుడు అశోక్ ప్రతిభావంతుడు. ఆయన మేకింగ్ అదిరిపోతుంది" అని చెప్పారు.


మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది



నాని

నాని కథానాయకుడిగా 'హిట్' చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే ఒకటిన చిత్రం విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లాయి. సోమవారం చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ "ఈ మధ్య వస్తున్న సినిమాల ట్రైలర్‌లు ఆ సినిమాల విడుదలకు ఒక రోజో.. రెండు రోజుల ముందో వస్తున్నాయి. కానీ, ఒకప్పుడు ట్రైలర్‌లు సినిమా విడుదలకు 20 రోజుల ముందే విడుదల అయ్యేవి. అందుకే ఆ పాత రోజుల్ని గుర్తుచేయాలనే ట్రైలర్‌ను ముందుగానే విడుదల చేశాం. తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఓ సరికొత్త జానర్‌లో చేసిన చిత్రమిది. కొత్తగా ప్రయత్నించిన ప్రతీసారి ప్రేక్షకులు గెలిపించారు. మే ఒకటిన మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. నేను యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వాళ్లంతా ఆ రోజు థియేటర్లకు వచ్చేయండి. నేను లవ్‌స్టోరీలు, ఫీల్ గుడ్, కామెడీ, కుటుంబ చిత్రాలు చేయాలనుకునే వారు ఆ రోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తాయి" అని చెప్పారు. "సినిమా యూనిక్‌గా ఉంటుంది. నాని నటన ఈ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుంది. ప్రతీ సన్నివేశం విజిల్స్ కొట్టేలా ఉంటుంది. 'అర్జున్ సర్కార్' ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాడు" అని దర్శకుడు శైలేష్ కొలను చెప్పారు.

విజువల్ వండర్



'అమరన్'తో సూపర్‌హిట్ అందుకున్న తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న చిత్రం 'మదరాసి'. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. సెప్టెంబరు 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సుదీప్ ఎలామోన్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

జాట్ దర్శకుడికి తమిళుల హెచ్చరిక



బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇటీవలె విడుదలైన ఈ చిత్రాన్ని బహిష్కరించాలని కోరుతూ సోషల్ మీడియా 'ఎక్స్'లో 'బాయ్‌కాట్ మూవీ' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతోంది. ఎల్‌టీటీఈని ఒక ఉగ్రవాద సంస్థగా ఈ సినిమాలో చిత్రీకరించారంటూ కొందరు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అడుగుపెడితే దర్శకుడు గోపిచంద్ మలినేనికి తగిన బుద్ధి చెబుతామంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాలో ఎల్‌టీటీఈ పేరు ప్రస్తావించనప్పటికీ ఆ మార్క్ చూపుతూ సినిమా తీశారని కొందరు తమిళులు ఆరోపిస్తున్నారు.

పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకని నటి సమంత ప్రశ్నించారు. కథానాయికలు ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. సినీ పరిశ్రమలో నెలకొన్న ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరో, హీరోయిన్ సమాన ప్రాతినిధ్యం ఉన్న పాత్రల్లో నటించినప్పటికీ పారితోషికం విషయంలో మాత్రం వ్యత్యాసం ఉంటోంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదొకటి. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను' అని చెప్పారు.

తమిళ భాషకు డిజిటల్ మెమోరియల్



ప్రపంచ ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తమిళానికి మరింత గుర్తింపు తెచ్చేలా 'డిజిటల్ మెమోరియల్'ని రూపొందించనున్నట్టు సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ వెల్లడించారు. తమిళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశాన్ని వెల్లడిస్తూ, 'ప్రపంచ స్థాయి భాషలలో పరిణామం చెందుతూ అత్యంత శక్తిమంతమైన భాషగా తమిళం గుర్తింపు పొందింది. తమిళ భాషను ప్రపంచ వ్యాప్తం చేయడంలో తమిళ సంఘాల కృషి ముఖ్యమైనది. భాషను బలోపేతం చేయడంతో పాటు సవరణలు చేయడం ద్వారా దానిని సుసంపన్నం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. వినూత్నమైన, అర్థవంతమైన మార్గాల్లో తమిళ భాషను తరువాతి తరానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనకుంది. తమిళ సాహిత్యం, సంస్కృతులను డిజిటలీకరణ చేసేందుకు, తమిళ భాషకు మరింత గౌరవం కల్పించేలా తమిళ సాహిత్యాన్ని వివిధ రూపాల్లో ప్రదర్శించేందుకు ఏఆర్‌ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్మెంట్ (ఏఆర్‌ఆర్ స్టూడియో) కృషి చేస్తుంది. తమిళ గౌరవాన్ని డిజిటల్ రెండరింగ్‌గా తయారు చేసేపనిలో నిమగ్నమై ఉంది. ఇది తమిళ భాష భవిష్యత్‌కు ఒక గర్వకారణంగా నిలుస్తుందని భావిస్తున్నాం' అని రెహ్మాన్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

బాలీవుడ్ చిత్రంలో పృథ్వీరాజ్



'ఎల్-2:ఎంపురాన్' చిత్రంతో దర్శకుడిగా విజయం సాధించారు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పుడు బాలీవుడ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ నిర్మించనున్న 'దైరా' అనే మూవీలో పృథ్వీరాజ్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్‌ని ఎంపిక చేశారు. ఈ సినిమా గురించి పృథ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించింది. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర నాది. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుపై కరీనా కూడా ఆనందం వ్యక్తం చేశారు' అని చెప్పారు.

ఏదో జరిగినే యెద లోపలా..



రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా అశోక్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజ బంద్'. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అర్జున్ దాస్యన్ నిర్మించారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో..' అనే పాటను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. పూర్ణాచారి సాహిత్యానికి సురేశ్ బొబ్బిలి సంగీతం సమకూర్చారు. కార్తీక్, హరిణి ఆలపించారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసినే, నిన్నా మొన్నా లేదే..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

వేశ్య పాత్ర... రీ ఎంట్రీ!



శివాజీ, నవదీప్, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'దండోరా'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్‌ఫొటో', 'బెదురులంక 2012' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రానికి నిర్మాత. ఈ చిత్రం రెండో షెడ్యూల్ శరవేగంగా సాగుతోంది. 25 రోజులపాటు కొనసాగే చిత్రీకరణలో నటి బిందు మాధవి భాగమయ్యారు. చాలా కాలం తర్వాత బిందు మాధవి ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

ఎందుకలా!?

ఒకప్పుడు ప్రభుత్వ కళాశాలలు అంటే ఉత్తీర్ణతపై నమ్మకంతోపాటు భరోసా ఉండేది. ఇక్కడ చదివిస్తే విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదుగుతారన్న నమ్మకం తల్లిదండ్రుల్లో ఉండేది. అయితే, రానురాను పరిస్థితుల్లో మార్పు వస్తోంది. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం. జిల్లాలో ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్, ఎయిడెడ్, మోడల్‌స్కూల్స్, జేజీబీవీలలో ఫలితాలు ఆశించినస్థాయిలే లేవు. ఈ ప్రభావం అడ్మిషన్లపై పడనుందని విద్యా ప్రముఖులు అభిప్రాయ పడుతున్నారు. జిల్లాలో ఇంటర్ కళాశాలల పనితీరు మెరుగు పడకపోవడం, పర్యవేక్షణ సరిగా లేకపోవడంతోనే అధిక శాతం మంది తమకు ఆర్థికంగా ఇబ్బందులైనా సరే ప్రైవేటు బాట పడుతున్నారు.

- నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి)



● ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల వెనుకడుగు

● అడ్మిషన్లపై పడనున్న ప్రభావం

● పరిస్థితులు చక్కదిద్దకుంటే భవిష్యత్తు ప్రమాదమే!

పదో తరగతిలో సాధించిన ఫలితాలు ఇంటర్‌కు వచ్చేసరికి మారిపోతున్నాయి. ఇంటర్‌లో ఉన్న ఫలితాలు వారు ఇంజనీరింగ్, ఇతర కోర్సులకు వెళ్లేసరికి పూర్తిగా వ్యత్యాసం ఉంటున్నాయి. దీనికి కారణం అధికంగా మాస్ కాపీయింగ్ అనేదే బలంగా వినిపిస్తోంది. విద్యార్థులు కూడా చదవకపోయినా తాము పాస్ అవుతాములే అనే ఆలోచనలో ఉన్నారు. ఉపాధ్యాయులపై టార్గెట్లు పెట్టడం, ఉత్తీర్ణత శాతం పెంచాలి, ప్రతి విద్యార్థి పాస్ అవ్వాలి అనే నినాదంతో ఉన్నత చదువులకు వెళ్లే సరికి విద్యార్థుల్లో నైపుణ్యాలు లేక వెనుదిరిగి రావాల్సిన పరిస్థితి వస్తోంది. ఇటీవల నిర్వహించిన సర్వేలు కూడా ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలు లేవని తేల్చి చెప్పింది. తల్లిదండ్రుల ఆలోచన విధానాల్లో మార్పులు రాకపోతే రాబోయే రోజుల్లో ఎక్కడ విద్యార్థులు అక్కడే నిలిచిపోయి నైపుణ్యాలు లేక విద్యకు, ఉద్యోగాలకు దూరం కావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

పర్యవేక్షణ లేకనే..

ప్రభుత్వ కళాశాలలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఫలితాలు తగ్గాయని విద్యా ప్రముఖులు అభిప్రాయ పడుతున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడం, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లలో బాధ్యత లేకపోవడంతో ఈ ఫలితాలు వచ్చాయంటున్నారు. లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధ్యాపకులు విధుల నిర్వహణ సక్రమంగా చేసినా, విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించినా ఈ పరిస్థితులు ఉండేవి కావని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టి సారించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేలా ప్రమాణాలు పెంచాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

● జూనియర్ ఇంటర్‌లో..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు మొత్తం 181 ఉన్నాయి. వీటిలో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలు 110 ఉండగా, ప్రభుత్వ కళాశాలలు 24, మోడల్ 11, ఎయిడెడ్ 2, సోషల్ వెల్ఫేర్ 6, హైస్కూల్ ప్లస్ 16, కేజీబీవీలు 12 కళాశాలలు ఉన్నాయి. వీటిలో జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 24 ప్రభుత్వ కళాశాలల్లో 2,283 మంది పరీక్షలకు హాజరవగా 1,213 మంది ఉత్తీర్ణత (53.13 శాతం) సాధించారు. అలాగే 11 మోడల్ స్కూల్స్‌లో 840 మందికి 411 మంది (48.19శాతం), 2 ఎయిడెడ్‌లలో 165 మంది 42 మంది (25.45 శాతం), 6 ఏపీ సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో 472 మందికి 440 మంది (93.22 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా 16 హైస్కూల్ ప్లస్‌లో 304 మందికి 144 మంది (47.36శాతం), 12 కేజీబీవీల్లో 294 మందికి 194 మంది (65.98 శాతం) ఫలితాలు సాధించారు. మొత్తం మీద ప్రభుత్వ పరిధిలోని 71 కళాశాలల్లో 4,358 మంది పరీక్షలకు హాజరవగా 2,444 మంది ఉత్తీర్ణతతో 56.08 శాతం ఫలితాలు సాధించారు. ప్రైవేట్‌లో మాత్రం 110 కళాశాలల్లో 21,914 మందికి 16,838 మంది ఉత్తీర్ణతతో 76.83 శాతం ఫలితాలు సాధించారు.

సీనియర్ విద్యార్థుల తప్పటడుగు

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 24 ప్రభుత్వ కళాశాలల్లో 1,796 మందికి 1353 మంది (75.33 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 11 మోడల్ స్కూల్స్‌లో 606 మందికి 473 మంది (78.05శాతం), 2 ఎయిడెడ్ కళాశాలల్లో 166 మందికి 96 మంది (57.83శాతం), 6 ఏపీ సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో 427 మందికి 424 మంది (99.29శాతం) ఫలితాలు వచ్చాయి. అలాగే 16 హైస్కూల్ ప్లస్‌లో 184 మందికి 150 మంది (81.52శాతం), 12 కేజీబీవీల్లో 168 మందికి 144 మంది (85.71శాతం) ఫలితాలు సాధించారు. మొత్తం మీద ప్రభుత్వ పరిధిలోని 71 కళాశాలల్లో 3,347 మందికి 2,640 మంది ఉత్తీర్ణతతో 78.87శాతం ఫలితాలు సాధించారు. ఇక ప్రైవేట్ 110 కళాశాలల్లో 19,849 మందికి 17,209 మంది ఉత్తీర్ణతతో 88.82శాతం ఫలితాలు సాధించారు. అయితే ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రెండింటిలోనూ ఏపీ సోషల్ వెల్ఫేర్ కళాశాలలు మాత్రం కొంత మెరుగ్గా ఉన్నా మిగిలిన కళాశాలల స్థితిగతులపై సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని విద్యానిపుణులు చెపుతున్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

● రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదువుకోవాలని, చదువు ద్వారా సమాజహితం కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని 62 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో రూ.9.32 కోట్లతో మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. రెండు నెలల్లోనే ఈ పనులన్నీ పూర్తవుతాయని పేర్కొన్నారు. అంబేడ్కర్ భవన్ నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వానికి రూ.5.5 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేషన్ పంపించామని చెప్పారు. ఈ సంవత్సరంలోనే ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో సీజేఎఫ్‌ఎస్ భూములను రద్దు చేసినప్పుడు 70 శాతం లబ్ధిదారులకు మాత్రమే పట్టాలు అందించామని అన్నారు. అసైన్‌మెంట్ రివ్యూ కమిటీల ఏర్పాటుకు ఆమోదం రాగానే మిగిలిన 30 శాతం మందికి కూడా డీకేటీ పట్టాలిస్తామని చెప్పారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో చట్టాలపై అవగాహన లేక చాలామంది గిరిజనులు మోసపోతున్నారని, వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ కుసుమకుమారి, రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యూఓ ఖాసిం బ్యాగులు, పెన్నులను విద్యార్థులకు అందించారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై భారత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలైన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యూ హాజరత్తయ్య, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన జాయింట్ కలెక్టర్ కార్తీక్ తదితరులు

కాలం చెల్లినవీ అమ్మేస్తున్నారు..!



ఫిబ్రవరి 11కి గడువు తీరిన శీతల పానీయం

వేసవి కాలంలో భానుడి తాపానికి దాహార్తి తీర్చుకోవడంతో పాటు తక్షణ ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానీయాలు సేవిస్తుంటారు. అయితే అవి ఎప్పుడు తయారయ్యాయి.. వాటి గడువు ఉందా లేదా కూడా ఎవరూ పట్టించుకోరు.. ముందు ఉపశమనం పొందడమే ముఖ్యం అన్నట్టు తాగేస్తారు. ఈ క్రమంలో ప్రజారోగ్యం పట్టని కొంతమంది ఏజెన్సీ నిర్వాహకులు కాలం చెల్లిన శీతల పానీయాలు దుకాణాలకు పంపిణీ చేస్తున్నారు. దుకాణదారులకు వీటిని ప్రజలకు అమ్మేస్తున్నారు. కొడవలూరు మండలం పద్మనాభుని సత్రంలో ఉండే ఓ ఏజెన్సీ నుంచి అల్లూరులోని పలు దుకాణాలకు సోమవారం శీతల పానీయాలు సరఫరా చేశారు. వాటిల్లో కాలం చెల్లిన శీతల పానీయాలను ఉన్నాయి. కాలం చెల్లిన వాటిని విక్రయించడాన్ని గుర్తించిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధిక వ్యాపారం జరిగే దుకాణాలకు కాలం చెల్లినవి ఒకటి, రెండు కేసులు, తక్కువ వ్యాపారం జరిగే దుకాణాలకు కేసుల మధ్యలో కొన్ని కాలం చెల్లినవి పెట్టి సరఫరా చేస్తున్నారు. ఓ దుకాణంలో 2025 ఫిబ్రవరి 11వ తేదీ నాటికి కాలం చెల్లినవి దర్శనమిచ్చాయి. దీనిపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేమని ఏజెన్సీ వారిని ప్రశ్నిస్తే తిప్పి పంపమని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

- అల్లూరు,(ఆంధ్రజ్యోతి)

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

● వాల్‌పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ ● ప్రజాచైతన్యంతోనే ప్రమాదాల నివారణ : డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అజాగ్రత్తతోనే అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని, ప్రజాచైతన్యంతోనే వాటి నివారణ సాధ్యమవుతుందని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని రైల్వేఫీడర్స్ రోడ్డులో ఉన్న జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను సీనియర్ లీడింగ్ ఫైర్‌మెన్‌లు మస్తానయ్య, హరిబాబు, వెంకటేశ్వర్లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నామని, విధి నిర్వహణలో ఏ శాఖ నిర్లక్ష్యంగా ఉన్న జరిగే నష్టం కంటే, తాము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ నష్టం జరుగుతుందన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల20 వరకు అన్నివర్గాల ప్రజలను చైతన్యం పరిచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారోత్సవాల వాల్‌పోస్టర్లు, కరపత్రాలను కలెక్టరేట్‌లో డీఆర్‌వో జే ఉదయ్‌భాస్కర్‌రావు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఆర్‌వో, అగ్నిమాపక శాఖ అధికారులు

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9008
వెండి కిలో ధర	రూ. 98,200
వెండి ఒక గ్రాము	రూ.102.20

న్యూస్ బాక్స్

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

ముత్తుకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరమని అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్టులో సోమవారం నిర్వహించిన జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా భద్రత ప్రతిజ్ఞ చేశారు.

● **తోటపల్లిగూడూరు :** భారతదేశంలోని అతి పెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపీపీ) ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌లో సోమవారం నుంచి జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాలను జరుపుకుంటున్నట్లు ఆ కంపెనీ సీఈవో త్రివేది పేర్కొన్నారు. మండలంలోని వరకవిపూడి పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ఈఐఎల్ కంపెనీలో జరిగిన కార్యక్రమంలో కంపెనీ ఓఅండ్ఎం (ఆపరేషన్స్ అండ్ మెయిన్‌టెనెన్స్) హెడ్ సునీల్‌కుమార్ గుప్తా, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వామి దగ్ధం

విడవలూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దంపూరులో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని గ్రామానికి చెందిన పసల శంకరయ్యకి చెందిన 10 ఎకరాల గడ్డివామి సోమవారం దగ్ధమైయింది. ఈ ఘటనలో సుమారు రూ.3లక్షల మేరకు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. స్థానిక టీడీపీనేత కొమ్మి శ్రీధర్‌నాయుడు బాధితుడిని పరామర్శించారు.

వదినపై మరిది దౌర్జన్యం

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగాయగుంటకు చెందిన వితంతువు పసుపులేటి భూదేవమ్మ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగి ఉన్న కొంత స్థలాన్ని మరిది (భర్త తమ్ముడు) ఆక్రమించి నిర్మాణం చేపట్టేందుకు సోమవారం ప్రయత్నించాడు. దీనిని బాధిత మహిళ అడ్డుకున్నందుకు ఆమెపై దౌర్జన్యం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

దుప్పిని చంపిన వ్యక్తి అరెస్ట్

నెల్లూరు (వెంకటేశ్వరపురం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : దుప్పిని చంపిన కేసులో సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన సాయిరామ్‌ను అరెస్ట్ చేసినట్లు డీఎఫ్‌వో మహబూబ్‌బాషా తెలిపారు. నగరంలోని నిప్పో కూడలి వద్ద గల జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాయిరామ్ దుప్పిని వేటాడి చంపి, మాంసాన్ని తన నివాసంలో ఉంచగా, అందిన సమాచరం మేరకు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వన్యప్రాణులను చంపితే కఠిన చర్యలు తప్పవని డీఎఫ్‌వో హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు రేంజర్ మాల్యాద్రి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పు చెల్లించమన్నందుకు దాడి

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): అప్పుగా తీసుకున్న నగదును చెల్లించమన్నందుకు తనపై దాడి చేశారని ఓ మహిళ నెల్లూరు రూరల్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు. సాదా వారిపాళెంలో నివాసముంటున్న సాదా అరుణ, కళ్యాణ్‌కు కొన్ని రోజుల క్రితం రూ. 4లక్షలు అప్పుగా ఇచ్చింది. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆమె కోరింది. దీంతో అతను, అతడి భార్య, అత్త కలిసి దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ చెప్పారు.

విరుల తేరుపై వరదరాజు


● ప్రత్యేక పుష్పాలంకరణలో గ్రామోత్సవం



బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని జొన్నవాడలో కొలువైవున్న శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం స్వామివారికి విశేష పూల అలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి నివేదనలు సమర్పించుకున్నారు. రాత్రి స్వామివారు అశ్వావాహనంపై గ్రామోత్సవంలో ఊరేగారు. అనంతరం అర్చకులు ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంతరాలయంలో చేసిన ప్రత్యేక పుష్పాలంకరణ ఆకట్టుకుంది.

● **వెండినందిపై కామాక్షితాయి**

మండలంలోని జొన్నవాడలో సోమవారం మల్లికార్జునస్వామి, కామాక్షితాయికి పెద్ద వెండి నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలంకరణ, మంగళ మేళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. హైదరాబాదుకు చెందిన భక్తులు వారి మొక్కు నిమిత్తం స్వామి, అమ్మవారికి పెద్ద వెండినందిసేవ నిర్వహించారు.



వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లుకు నిరసనగా జరిగిన ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

నగరంలో ముస్లింల భారీ ర్యాలీ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నెల్లూరులో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ జరిగింది. నగరంలోని జెండావీధిలో ఉన్న అమినా మసీదు సెంటర్ నుంచి చిన్నాబజారు, బారకాసు సెంటర్, వీఆర్సీ మీదుగా గాంధీబొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన ముస్లింలు నల్లదుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లు సభ్యులుగా ముస్లింలనే నియమించాలని, వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ఒక నల్లచట్టం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బిల్లును వెంటనే రద్దు చేయాలంటూ నినాదాలతో నగర రోడ్లు మారుమోగాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు సీఎం చంద్రబాబు తన మద్దతును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లు ఆగిపోయేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని పట్టుబట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల ముస్లిం నేతలు పాల్గొన్నారు.

జయహో అంబేడ్కర్

రాజ్యాంగ నిర్మాతకు వాడవాడలా ఘన నివాళి

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం బుచ్చి నగర పంచాయతీతోపాటు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు శివకుమార్‌రెడ్డి, నస్రీన్‌ఖాన్, కమిషనర్ బాలకృష్ణ, వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు జొన్నవాడ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ ప్రత్యూష తన జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎంవీ. శేషయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం అంబేడ్కర్ భవన్‌లో దళిత నాయకుడు సోదల రమణయ్య అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, బీజేపీ మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, దళిత నాయకురాలు వజ్రమ్మ, మాజీ ఎంపీటీసీ పర్వీన్, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీహరి, కూటమి నాయకులు హరికృష్ణ, కాసా శ్రీనివాసులు, కళ్యాణ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు. దళిత నాయకుడు పద్దయ్య అంబేడ్కర్ భవనం అభివృద్ధికి రూ.5లక్షలు, దొడ్ల కోదండరామిరెడ్డి రెండు ఏసీలు విరాళంగా ప్రకటించారు.



బుచ్చి జొన్నవాడ సెంటర్లో...
అంబేడ్కర్ విగ్రహం వద్ద నగర పంచాయతీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు

గాంధీ ఆశ్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి కమిటీ సభ్యులు గంపల మంజుల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

● **ఘనంగా అంబేడ్కర్ జయంతి**

కోవూరు : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చిరోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ పూర్ పీపుల్స్ అసోసియేషన్ నాయకులు టీ లవకుమార్, ఎన్ శ్రీనివాసులు, పీ జయప్రకాష్, ఈ ప్రభాకర్, పీ జాన్సన్, ఎం సుధాకర్, బీ శ్రీధర్, ఎండీ పాల్, ఉపాధ్యాయ నాయకులు బీ డేవిడ్, ఏ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బజారు కూడలి నుంచి ప్రదర్శన చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు భారతి, ఖాజావలి, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి భాస్కరరావు నివాళులర్పించారు. ఆర్టీసీ రీట్రేడింగ్ జోనల్ వర్క్‌షాపులో ఎం ఇబ్రహీమ్, ఎం రాంబాబు, ఖాజారహంతుల్లా, ఈ రమణయ్య, చెన్నయ్య, ఆనంద్, కృష్ణయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో అత్తిపల్లి శ్రీనివాసులురెడ్డి, రంగారెడ్డి, ఎస్ సత్యనారాయణ, లైబ్రేరియన్ జే సురేంద్రరెడ్డి నివాళులర్పించారు. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, పిచ్చుక మధుసూదనరావు, సాయిరెడ్డి,బెల్లంకొండ విజయ్ పాల్గొన్నారు.



కోవూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

● **ప్రభుత్వ కార్యాలయాల్లో..**

విడవలూరు,(ఆంధ్రజ్యోతి) : తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీపీ శేషమ్మ, ఎంపీడీవో నగేష్‌కుమారి, ఈస్టన్ చానల్ డీసీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డిలు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఊటుకూరులో టీడీపీ నాయకులు రామిరెడ్డి విజయభానురెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డిలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చౌకిచర్లలో టీడీపీ నాయకులు ఓగు నాగేశ్వరావు, సమాధి శ్రీనివాసులు, కొల్లు వెంకయ్య, గర్రోటి హరిబాబు, సుధాకర్‌లు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అన్నదానం చేశారు. పార్లపల్లిలో గ్రామ సర్పంచు రామిశెట్టి స్వాతి, నాయకులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, ఆశోక్, సచివాలయ సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. విడవలూరులో దళిత కాలనీలో గోళ్ల జయరాజ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఎస్ఐ వెంకటరమణ, ఆగ్రోహాండ్ ఇంప్యాక్స్ ప్రవేట్ లిమిటెడ్ ఎంపీ పల్లం శంకర్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. దండిగుంట, వరిణి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో టీడీపీ నాయకులు కుడుముల మల్లికార్జున, కొండా రఘు, రాజ తదితులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

● **మరుపూరులో అంబేడ్కర్ జయంతి**

పొదలకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అంబేడ్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మరుపూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు, గంధం బ్రదర్స్, ఎస్‌వీ ప్రొఫెసర్ బాలాజీ, ఎస్బీఐ జోనల్ మేనేజర్ (రిటైర్డ్) వెంకయ్య, పెంచల నారాయణ, అంబేడ్కర్ యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

● **పొదలకూరులో... :** పట్టణంలోని మండల ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీవో నరసింహారావు, టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అధ్యక్షుడు డేగా రవి, రాఘవేంద్రలు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదికపై భారీ కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ విద్యార్థి సంఘం నాయకులు పట్నం అంజి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంగి వెంకటరమణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొంగి మస్తానమ్మ, ఉపాధ్యక్షుడు బొద్దు గురుస్వామి, దార్ల ఆశీర్వాదం, ఆలుపూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

● **తోటపల్లిగూడూరు :** మండలంలోని నరుకూరు, కొత్తపాలెం, మహాలక్ష్మీపురం, కొత్తకోడూరు, విలుకానిపల్లి, చింతోపు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. నరుకూరులో మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, మన్నెం జితేంద్ర, తుమ్మతాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. నరుకూరు సచివాలయంలో ఎంపీటీసీ సభ్యులు కొణతం రఘుబాబు, సర్పంచ్ అన్నం శారద, అన్నం శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఇస్కపాలెం సెంటర్‌లో ఇంగిలాల బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌లు కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు.

● **అంబేడ్కర్ ఆశయాలను సాధించాలి**

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి

వెంకటాచలం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అంబేడ్కర్ ఆశయాలను సాధించే ఏకైక పార్టీ బీజేపీ అని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని నిడిగుంటపాళెం, పుంజులూరుపాడు, ఇస్కపాళెం, గొలగమూడి గ్రామాల్లో సోమవారం బీజేపీ మండలాధ్యక్షుడు అనసాపురం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా సురేంద్రరెడ్డి విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు గోత్తల నరేష్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు కరీముల్లా, నేతలు భానుప్రకాష్, రమేష్ తదితరులున్నారు.



పొదలకూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు కలిచేటి ప్రభాకర్‌రెడ్డి

● **టీడీపీ ఆధ్వర్యంలో...**

మండలంలోని గొలగమూడి, పుంజులూరుపాడు, కంటేపల్లి, ఇస్కపాళెం తదితర గ్రామాల్లో టీడీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పార్థసారథినాయుడు, బొనిగల దామోదర్, పొట్టేళ్ల మనోహర్, దాసి చక్రధర్, ఆస్తోటి నాగరాజు, డబ్బుగుంట సుధాకర్, నంద కిషోర్, ఆస్తోటి రవికుమార్, షేక్ రఫీ తదితరులున్నారు.

● **జనసేన ఆధ్వర్యంలో ....**

మండలంలోని ఇడిమేపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన కాలనీలో సోమవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జనసేన నేతలు పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి తదితరులున్నారు.

● **వాడవాడలా వేడుకలు...**

మండలంలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాలలోనూ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే గొలగమూడి వద్ద ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

● **అంబేడ్కర్‌కు ఘన నివాళి**

కొడవలూరు,(ఆంధ్రజ్యోతి) : కొడవలూరు, నార్తురాజుపాలెం ప్రధాన కూడళ్లలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాటూరు రమేష్, తువ్వార ప్రవీణ్, కోవూరు వెంకి, సీపీఎం నాయకులు గోని దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

● **సామాజిక సమానత్వానికి అంబేడ్కర్ కృషి**

ఇందుకూరుపేట,(ఆంధ్రజ్యోతి) : సామాజిక సమానత్వ సాధనకు కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని బీజేపీ మండల అధ్యక్షుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని కుడితిపాలెం, జగదేవిపేట, గంగపట్నం, మైపాడులో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందుకూరుపేటలో కైలాసం శ్రీనివాసరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల వీరేంద్రనాయుడు, పొన్నెబోయిన చెంచుకిషోర్ యాదవ్, దొడ్ల మల్లికార్జున, ఈదూరు బాలవేమయ్య, సీహెచ్. గాంధీ, రాహుల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ



గొలగమూడిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి, నాయకులు



నరుకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

హత్య కేసులో నిందితుల అరెస్ట్

● పాతకక్షలతోనే యువకుడిని హతమార్చారు

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పాతకక్షల నేపథ్యంలోనే తొమ్మిదిమంది యువకులు ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. నెల్లూరులోని ప్రగతి నగర్‌లో జరిగిన ఈ హత్య కేసులో నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి కత్తులు, బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు, ప్రకాశం జిల్లా పామూరు మండలం తిరగలదిన్నెకి చెందిన మాధవ్-జ్యోతి దంపతులు. వారికి వాసు(23), వాసవి సంతానం. మాధవ పదకొండేళ్లకిందట ఉపాధి కోసం నెల్లూరుకి వచ్చారు. ప్రగతినగర్ ఏ బ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు. వాసు కారుడ్రైవర్‌గా పనిచేస్తూ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆయనకు పలువురితో గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 9న ఆయన ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి ఏడుగంటల సమయంలో తండ్రికి ఫోన్ చేసి ఆలస్యంగా ఇంటికి వస్తానని చెప్పాడు.

● **హత్యకు పురిగొల్పిన పాతకక్షలు**

వాసుకి పొదలకూరురోడ్డు లేక్‌వ్యూ కాలనీకి చెందిన కాకర్ల వినయ్‌కు పాతకక్షలున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద వాసు ఉండడాన్ని గమనించిన వినయ్ బైక్‌లో ఎక్కించుకొని 9వతేదీ అర్థరాత్రి దాటాక ప్రగతినగర్ ఏ బ్లాక్ వద్దకు తీసుకువచ్చాడు. అప్పటికే ముందుగా అనుకున్న పథకం ప్రకారం వెంగళరావునగర్ సీ బ్లాక్‌కు చెందిన కంచర్ల బాలమణికంఠ, బుజబు జనెల్లూరు నేతాజీ కాలనీకి చెందిన ఎద్దల ఛత్రపతి అలియాస్ లోకేష్, బుజబుజ నెల్లూరుకు చెందిన ఆలి వెంకటతేజ, పొదలకూరు రోడ్డు జేవీఆర్ కాలనీకి చెందిన నల్లమాకల సంతోష్, ప్రగతినగర్ ఏ బ్లాక్‌కు చెందిన షేక్ ముక్తియార్, ప్రగతినగర్ బీ బ్లాక్‌కు చెందిన షేక్ సల్మాన్, కసుమూరు దర్గా సెంటర్‌కు చెందిన షేక్ తౌహీద్, వెంగళరావు నగర్ సీ బ్లాక్‌కి చెందిన షేక్ ఆదిల్ కత్తులతో సిద్ధంగా ఉన్నారు. తొమ్మిది మంది కలిసి వాసును కత్తులతో పొడిచి హత్య చేశారు. మృతదేహాన్ని బైక్‌పై ఎక్కించుకొని వెంగళరావునగర్ సమీపంలోని చెరువులో పూడ్చిపెట్టేందుకు యత్నించారు. అక్కడ జనసంచారం ఉండటంతో ప్రగతినగర్ పదో వీధి చెరువు సమీపంలోని చెత్తకుప్పల్లో పడేశారు. మృతదేహం ఎవరికీ కన్పించకుండా ఉండేందుకు పెద్ద చెత్తమూటను పైన వేసి అక్కడ నుంచి పరారయ్యారు. 10వతేదీ ఉదయం స్థానికులు చెత్తకుప్పలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి దర్గామిట్ట పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో మృతుడి స్నేహితులు లోకేష్, బదుల్లాలు విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు తెలియజేశారు. నగర డీఎస్పీ పీ. సింధుప్రియ, దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ రోశయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి మాధవ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రోశయ్య సాంకేతికత ఆధారంగా నిందితులను గుర్తించారు. సోమవారం నగరంలోని బట్వాడిపాలెం సెంటర్ సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రెండు మోటారు సైకిళ్లు, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

ఉదయగిరి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసరిపల్లి గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై తేనేటీగలు దాడి చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. గ్రామానికి సమీపంలో గల నీటికుంటలో సుమారు 80 మంది కూలీలు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. కుంట ప్రాంతంలో దట్టంగా ముళ్లకంప అల్లుకుని ఉండడంతో దానిని తొలగించేందుకు నిప్పుపెట్టారు. దీంతో ఆ ప్రాంతంలో పొగ కమ్ముకోవడంతో పొదల్లో ఉన్న తేనేటీగలు ఒక్కసారిగా లేచి కూలీలపై దాడి చేయడంతో పది మంది గాయపడ్డారు. వారిని క్షేత్ర సహాయకుడు సయ్యద్ యూనస్ చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

ఊరెళ్లి వచ్చేలోగా చోరీ

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఇంటికి తాళమేసి ఊరెళ్లి వచ్చేలోపు చోరీ జరిగినట్లు నగరంలోని నవలాకులతోట ద్వారకానగర్ నివాసి కాసుల ఉమామహేశ్వరరావు నెల్లూరు రూరల్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు. శనివారం ఉదయం ఊరెళ్లి, ఆదివారం సాయంత్రం తిరిగి వచ్చేసరికి తన ఇంట్లోని బీరువాలో ఉన్న నాలుగు సవర్ల బంగారు ఆభరణాలు, పావు కిలో వెండి పూజాసామగ్రి చోరీకి గురైందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

సమాజాభివృద్ధిలో విద్యార్థులది కీలక పాత్ర

వీఎస్‌యూ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు

వెంకటాచలం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతాలను అవలంబించి విద్యార్థులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, ప్రొఫెసర్లు విజయానంద కుమార్‌బాబు, డాక్టర్ ఆర్ మధుమతి, డాక్టర్ ఎం హనుమారెడ్డి, డాక్టర్ ఆర్ ప్రభాకర్, డాక్టర్ శ్యామ్ భగవాన్, డాక్టర్ కోట నీలమణి కంఠ, డాక్టర్ ఎస్‌బీ సాయినాథ్, డాక్టర్ త్రివేణి, డాక్టర్ శ్రీకన్యరావు, డాక్టర్ ఓబులాపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ తదితరులు

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

కోవూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సుధాకర్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ శివప్రియ కోరారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇళ్ల నుంచి దూరప్రాంతాలకు వెళ్లే సమయంలో పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారముంటే అనుక్షణం నిఘా పెడుతామన్నారు. ఇటీవల ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన ముఠా వస్తువుల్ని అపహరించినట్లు గుర్తించామన్నారు. సెల్‌ఫోన్‌లో ఎల్‌హెచ్‌ఎం యాపును డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాల్సిందిగా కోరారు.

చౌకిచర్లలో చర్చి ప్రారంభం

విడవలూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌకిచర్లలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించిన బెరియా బాప్టిస్టు చర్చిని సోమవారం టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఓగునాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో మత సామరస్యానికి కోవూరు ఎమ్మెల్యే ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు. అనంతరం క్రైస్తవులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లు వెంకయ్య, పాస్టరు పీటర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో 20 కిలోల క్యాన్సర్ కణితి తొలగింపు

నెల్లూరు (వైద్యం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని జీజీహెచ్‌లో సోమవారం అరుదైన శస్త్రచికిత్స జరిగింది. ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వరుణ్‌ప్రకాష్ మాట్లాడారు. నగరంలోని రామచంద్రాపురానికి చెందిన చారమ్మ (44) తీవ్ర కడుపు నొప్పి, ఇతర సమస్యలతో ఆసుపత్రికి వచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించగా, కడుపులో క్యాన్సర్ కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే బాధితురాలికి శస్త్రచికిత్స నిర్వహించగా కడుపులో 20 కిలోల కణితి ఉన్నట్లు గుర్తించి దాన్ని తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుంటున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నిగ్ధా, డాక్టర్ మాధురి, డాక్టర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 420

పార్టీ బలోపేతానికే ఇంటింటికీ కాంగ్రెస్

నెల్లూరు (వైద్యం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పార్టీని బలోపేతం చేసేందుకు ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని వీఆర్‌సీ నుంచి ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అహ్మదాబాద్ తీర్మానాన్ని అమలు చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజయ్‌కుమార్, సుధీర్, మల్లికార్జునరెడ్డి, ఇర్ఫాన్, సుస్మితరెడ్డి, అల్లాఉద్దీన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



న్యూస్ బాక్స్

శివారు ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి) : నగర శివారుప్రాంత ప్రజలకు మౌలికసదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం 23వ డివిజన్ పరిధిలోని మాస్టర్స్‌కాలనీ, రామ్మూర్తి లేఅవుట్‌లలో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రైన్ల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్, పుల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాజసేవ ఓ వరం



వేణుగోపాల్‌కు గ్లోబల్‌పీస్ పురస్కారాన్ని అందిస్తున్న డాక్టర్ మధుకిషన్

నెల్లూరు (వైద్యం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సమాజానికి సేవచేయడం ఓ వరమని గ్లోబల్ పీస్ సైంటిఫిక్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మధుకిషన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం డాక్టర్ కొండూరు నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుకిషన్ మాట్లాడుతూ ఎంతోమంది వివిధ రంగాల్లో సేవలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి గ్లోబల్ పీస్ పురస్కారాన్ని అందచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ వైద్య పథకాలపై విస్తృత ప్రచారం చేస్తున్న పీఎంపీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్‌ను ఈ ఏడాది ఈ పురస్కారానికి ఎంపిక చేశామన్నారు. అనంతరం వేణుగోపాల్‌కు గ్లోబల్ పీస్ అవార్డును అందచేశారు. కార్యక్రమంలో కస్టమ్స్ అధికారి డాక్టర్ ఉషాకిరణ్, డీఆర్ ఉత్తమ్ అధినేత ధనుంజయరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నేత జయప్రకాష్ పాల్గొన్నారు.

శరణ్యరెడ్డికి ఎక్సలెన్స్ అవార్డు



ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న శరణ్య రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నాట్యంలో అద్భుత ప్రతిభ కనబరిచిన చెన్నారెడ్డి శరణ్యరెడ్డికి అమెరికన్ విశ్వవిద్యాలయం ఎక్సలెన్స్ అవార్డును బహూకరించింది. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఈ అవార్డును ఆమెకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అరుదైన గౌరవం హరినారాయణరెడ్డి ట్రస్ట్ మద్దతుతో సాధ్యమైందన్నారు. ఈ గుర్తింపు తనకు మాత్రమే కాదని, కళలతో ముందుకు సాగుతున్న ప్రతి కళాకారులదని తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన సమాజ సేవకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎక్సైజ్' ఎన్నికల్లో జిల్లా ఉద్యోగుల విజయం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎక్సైజ్ కానిస్టేబుళ్ల, హెడ్‌కానిస్టేబుళ్ల అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లాకు చెందిన ఉద్యోగులు ఎన్నికయ్యారని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారెళ్ల కృష్ణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం గుంటూరులోని ఎన్‌జీవో కల్యాణ మండపంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా ఎక్సైజ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ ఎం. కృష్ణయ్య జాయింట్ సెక్రటరీగా, కానిస్టేబుల్ ఎస్‌కే అజీజ్‌బాషా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గూడూరు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఏ శ్రీరాములు జోనల్ సెక్రటరీగా విజయం సాధించారు.

వాడవాడలా అంబేడ్కర్‌కు నివాళి

- విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి పలువురి నివాళులు
- రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడిన వక్తలు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ సౌజన్య, తదితరుల నివాళి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నేతలు



అంబేద్కర్ జయంతి వేడుకల్లో టీడీపీ నేతలు

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురష్కరించుకుని సోమవారం ఆయనకు నగర మేయర్ స్రవంతి కార్పొరేషన్ కార్యాలయంలో నివాళులు అర్పించారు.రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శైలేంద్రకుమార్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కాకుపల్లిలో సర్పంచి కోసూరు సుభాషిణి, టీడీపీ నాయకులు వేణు (బాబ్జీ)ల నేతృత్వంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. సౌత్‌మోపూరులో అరుంధతీపాళెం యువత ఆధ్వర్యంలో చౌడమ్మమాను సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

నెల్లూరు (లీగల్), (ఆంధ్రజ్యోతి): నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ. సుందరయ్య యాదవ్, న్యాయవాదులు పీ.విజయకుమార్ రెడ్డి, జల్లి పద్మాకర్, కే. రవికుమార్, షేక్ నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సోమవారం ఏఎస్పీ సీహెచ్ సౌజన్యతోపాటు పలువురు పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, డీసీఆర్‌బీ సీఐ రామారావు పాల్గొన్నారు.

- అగ్నిమాపకశాఖ కార్యాలయంలో అగ్నిమాపకశాఖ అధికారి వీ శ్రీనివాసరెడ్డి, అగ్నిమాపకశాఖ సహాయఅధికారి వేణుగోపాల్‌తోపాటు పలువురు సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా డిప్యూటీ కమిషనర్ టీ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈఎస్ శ్రీనివాసనాయుడు, సూపరింటెండెంట్‌లు జే. రమేష్, కే. జగదీశ్వర్‌రెడ్డి, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.
- జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అధ్యక్షతన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీవో ఏవీ రమణ, డిపో మేనేజర్లు కేవీ మురళికృష్ణ, శివకేశవ యాదవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయకులు కే. రాజేశ్వరి, పీ. సురేంద్రరెడ్డి, కే. ఆంజనేయరెడ్డి, బీ. శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే రామచంద్రాపురం సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రత్నం నాయుడు, నరాల సుబ్బారెడ్డి, పైడిమాని సృజన, శివశంకర్, గుబ్బ శ్రీనివాసులు, పైడి ఆదినారాయణ పాల్గొన్నారు. కపాడిపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి బీజేపీ నాయకులు యశ్వంత్‌సింగ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు హేమంత్ కుమార్, లాల్ ఖాజామస్తాన్, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.
- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో వీర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నెల్లూరు(వ్యవసాయం), (ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా నగరంలోని రైల్వే ఫీడర్సు రోడ్డులోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ వీపీసీ డీడీ టీ. సోమయ్య, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏడీ చైతన్య కిషోర్, ఏడీ యశోదతోపాటు వైద్యులు పాల్గొన్నారు.

- నగరంలోని 51వ డివిజన్ కపాడిపాళెంలోని టీడీపీ నాయకులు కుండా మల్లికార్జునయాదవ్, అరవ రాజేష్ అంబేడ్కర్‌కి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుండా బాలకృష్ణ, మైకేల్, అశోక్, చంద్రశేఖర్, శౌరిలతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు (వైద్యం) (ఆంధ్రజ్యోతి) : నగరంలోని వీఆర్సీ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తలారి బాలసుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఏటూరి శ్రీనివాసులరెడ్డి, షేక్ ఫయాజ్, పప్పర్తి గణేష్‌బాబు, హుస్సేన్, భాషా, నాగిరెడ్డి రాజేష్‌రెడ్డి, నసీమా, మోహన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

- డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి, డీఐవో డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ రమేష్, డాక్టర్ యశ్వంత్, ఏవో నిషాంత్‌రెడ్డి, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.
- ఇండియన్ రెడ్‌క్రాస్ రక్తనిధిలో రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివ్యాంగుల కేంద్రం విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడకల్లో రెడ్‌క్రాస్ కార్యాలయ కార్యదర్శి మస్తానయ్య, దివ్యాంగుల కేంద్రం ప్రిన్సిపాల్ గురునాధరావు పాల్గొన్నారు.
- నగరంలోని జయభారత్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం జరిగింది. ఆర్‌ఎస్‌ఎస్ నగర సంఘ్‌చాలక్ డాక్టర్ బీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భగవాన్ మహావీర్ ట్రస్ట్ కార్యదర్శి జేపీ జైన్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (హరనాథపురం) (ఆంధ్రజ్యోతి) : నగరంలోని టీడీపీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు పలువురు నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి) : బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం డీఈవో డాక్టర్ ఆర్.బాలాజీరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

- సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీసీ వెంకటసుబ్బయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం ప్రాంగణంలో నేతలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.
- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్‌సీ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పులి చెంచయ్య, నాయకులు వై. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు
- నగరంలోని ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా నాయకులు వై.అశోక్‌బాబు, కే. నరసింహం, జీ.రాజమనోహర్, వెం కటసుబ్బయ్య, సీపీఐ నాయకులు రామరాజు, రైతు సంఘం నేత షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.



నుడా కార్యాలయంలో చైర్మన్ కోటంరెడ్డి, తదితరుల నివాళి



నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జనసేన నాయకులు



డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

- ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రియాజ్, ఎం.పిచ్చిబాబు, పాల్గొన్నారు.
- ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీ.నరేంద్ర, విక్రమ్, వర్ధన్‌బాబి, యశ్వంత్, సుమంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.
- అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని వీఆర్‌సీ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఎన్‌సీసీ కేడెట్స్ పాల్గొన్నారు.
- పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏఎంవో సుధీర్‌బాబు, పీఆర్‌టీయూ నేతలు నాటకం తిరుమలయ్య, వెంకట్రాజు, నాగేంద్రకుమార్, సురేష్, రంగారావు, భాస్కర్, సైమన్‌కుమార్ నాగిరెడ్డి, ఆచారి, గురవయ్య పాల్గొన్నారు.
- నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నలుబోలు బలరామయ్యనాయుడు, కిలారి శ్రీనివాసులనాయుడు, నారాయణరెడ్డి, మాగంటి ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.
- **నెల్లూరు(జడ్పీ), (ఆంధ్రజ్యోతి):** దేశాభివృద్ధికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాటలు వేశారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సోమవారం నుడా కార్యాలయంలో అయన అధికారులు, సిబ్బందితో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఈశ్వరయ్య, నుడా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- అంబేడ్కర్ జయంతి వేడుకలు విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా జరిగాయి, ఈసందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీదర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కోదండరాముడి రథోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో సోమవారం కోదండరాముడి రథోత్సవం వైభవంగా జరిగింది. రథోత్సవం రేబాలవారివీధి, స్టోన్‌హౌస్‌పేట, తడికల బజార్ సెంటర్‌ల మీదుగా తిరిగి ఆలయానికి చేరింది. వేలాది మంది భక్తులు ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సహాయ కమి షనర్ కే. జనార్దన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యు లు పత్తి జయరామయ్యనాయుడు, మోదెం మల్లికార్జునరావు, కొలపర్తి రమేష్, వేమూరి సతీష్, కండె సత్యనారాయణ, ఉభయకర్తలు, ఈవో దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



నగర వీధుల్లో కోదండరాముడి రథోత్సవం

నారావారిపల్లె నుంచి ఎస్టీ వర్గీకరణ సాధన యాత్ర

నెల్లూరు (హరనాధపురం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : జూన్‌లో నారావారిపల్లె నుంచి ఎస్టీ వర్గీకరణ సాధన యాత్ర నిర్వహించనున్నామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య చెప్పారు. సోమవారం నగరంలోని టౌన్‌హాల్‌లో ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీల వర్గీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టి యానాదులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్టీ వర్గీకరణ సాధనకు అన్నీ జిల్లాల్లో సభలు పెట్టి, అనంతరం ఎస్టీ వర్గీకరణ యాత్ర ప్రారంభిస్తామన్నారు.

- నగరంలో భారీ ర్యాలీ

రాష్ట్రంలో యానాదులకు న్యాయం చేయాలని కోరుతూ నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్ నుంచి టౌన్‌హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కీలుగుర్రాల ఆటలు, డుబాంకు మేళం, తీన్మార్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



సభలో మాట్లాడుతున్న కేసీ పెంచలయ్య, వేదికపై యానాదుల సంక్షేమ సంఘం నాయకులు

బాలికల జోలికొస్తే పోక్సో చట్టం కింద చర్యలు

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): బాలికల పట్ల అగౌరవంగా వ్యవహరించినా, వారిని కించపరిచినా, ఇబ్బందులు పెట్టినా పోక్సో చట్టం కింద చర్యలు తీసుకుంటామని మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రామారావు, సీఐ కృష్టారెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని ఆమంచర్ల గిరిజనకాలనీలో పోక్సో చట్టంపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా, వారిపై చట్టపరమైన చర్యలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీహరి, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానికుల చేత వారు ప్రతిజ్ఞ చేయించారు.

నేడు విద్యుత్ అంతరాయం

నెల్లూరు(జడ్పీ), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నగరంలోని హరనాథపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లను మరమ్మతులు చేస్తున్నందున మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డీఈఈ ఎం శ్రీదర్ సోమవారం ఒక ప్రకనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు రాజరాజేశ్వరి ఆలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

నెల్లూరు (సాంస్కృతికం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో చేపట్టదలచిన అభివృద్ధి పనులకు మంగళవారం నుంచి శ్రీకారం చుట్టనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కంచికామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం వైదిక కమిటీ సూచన మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వేదగిరీశుడికి తిరుప్పావడ సేవ

నెల్లూరురూరల్, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి):వేదగిరి క్షేత్రంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహుడికి సోమవారం అర్చక బృందం తిరుప్పావడ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం కావడంతో ఈ వేడుకను జరిపించారు. ముందుగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూలవిరాట్‌లకు స్నపన తిరుమంజనం జరిపారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య తిరుప్పావడ సేవ సాగింది. ఈ కార్యక్రమంలో ఈవో గోపి, మాజీ చైర్మన్ సురేంద్రరెడ్డి, అర్చకులు భాస్కరాచార్యులు పాల్గొన్నారు.



స్వామివారి సన్నిధి వద్ద తిరుప్పావడ సేవ

సీతారాములకు ఏకాంతసేవ

నెల్లూరు (సాంస్కృతికం) ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ సీతారామమందిరంలో సోమవారం ఉత్సవ మూర్తులకు వసంతోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ధర్మకర్తలు, ఉభయకర్తలు వసంతాలు పోసుకున్నారు. రాత్రి స్వామివార్లకు ఏకాంతసేవ జరిగింది. కార్యక్రమాలను ఉత్సవ కమిటీ బాధ్యులు మోహన్‌రావు, తన్నీరు మస్తాన్‌రావు, సోమిశెట్టి వెంకటరత్నం, కొప్పరపు శివప్రసాద్, తదితరులు పర్యవేక్షించారు.

యాళీ వాహనంపై హనుమంతుడు

సంతపేట ఆంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం వసంతోత్సవం జరిగింది. సాయంత్రం పూలంగిసేవ, విశేష పూజలు జరిగాయి. అనంతరం యాళీ వాహనంపై నగరోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలను ఉభయకర్తలు, ఈవో రఘురామయ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి : జనసేన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆయన కుటుంబసభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. నగరంలోని రూరల్ డీఎస్పీ, నగర డీఎస్పీ కార్యాలయాల్లో సోమవారం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేశారు. అనంతరం సామజికమాధ్యమాల్లో అనుచిత వాఖ్యలు చేసిన వారి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఆ పోస్టులు పెట్టిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏటూరి రవికుమార్, సురేష్ యాదవ్, సుధామాదవ్, జమీర్, పాల్గొన్నారు. జనసేన నాయకుల ఫిర్యాదు మేరకు దర్గామిట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


■ ముంచెత్తిన అభిమానం



తిరుపతిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి తదితరులు


● వాడవాడలా అంబేడ్కర్‌కు ఘన నివాళి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఉదయం నుంచే అంబేడ్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ సంఘాల నేతలు పూలమాలలు వేశారు. బడుగు, బలహీన వర్గాలకు అంబేడ్కర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.



"2021 - 2024 నడుమ గోశాలలో అనేక అక్రమాలు జరిగాయి. అప్పట్లో చనిపోయిన ఆవులను లెక్కల్లో చూపకుండా ఖననం చేసేశారు. గోవుల మరణాలు దాచిపెట్టేశారు. అవన్నీ ఇప్పుడు విజిలెన్స్ విచారణలో బయటపడుతున్నాయి. పారిశుద్ధ్య లోపం, ఎక్కడ చూసినా తడి, నీటి నిల్వ, దుర్వాసనలతో గోశాల నిర్వహణ దారుణంగా వుండేది. పురుగులు పట్టిన దాణా పెట్టేవారు. కాలం చెల్లిన మందులు వాడారు. దాణా కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి. అవన్నీ దాచిపెట్టి టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ,హిందువుల మనోభావాలను, టీటీడీ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడం మంచిది కాదు."

- టీటీడీ ఈవో శ్యామలరావు



"హిందూ ధర్మంపై మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కనీసం నాలుగు పద్యాలు పలుక గలరా? ఏడుకొండల పేర్లు చెప్పగలరా? బీజేపీని ఎదగనివ్వకుండా చేసి, ఎయిర్‌పోర్టుకీ, దర్శనాలకీ, హోటళ్లకే పరిమితమైన వ్యక్తి కూడా నా మాటలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని మాట్లాడడం విడ్డూరం. నేను చూపించిన ఫోటోలు గోశాలలో తీసినవే. నా మాటలకు కట్టుబడి ఉన్నా. టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 2వేలమంది మా నిఘా నేత్రాలే. వారందరూ ఎప్పటికపుడు మాకు టీటీడీలో జరుగుతున్న విషయాలపై సమాచారం ఇస్తుంటారు. మీ కేసులకు భయపడను."

- భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్



కోట మండలం గోవిందపల్లిపాళెం వద్ద ఒడ్డుకు చేరిన పడవలు

చేపల వేటకు విరామం

- నేటి నుంచి 61 రోజులపాటు -

ఎగసిపడే అలలను చీల్చుకుంటూ.. పగలు, రాత్రి లేకుండా.. నడిసంద్రంలో జీవన పోరాటం చేసే మత్స్యకారులకు కొంతకాలం విశ్రాంతి లభించనుంది. మత్స్య సంపద వృద్ధి చెందేందుకు ప్రభుత్వం మంగళవారం నుంచి 61 రోజులపాటు చేపల వేటకు విరామం ప్రకటించింది. నిషేధాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

- తిరుపతి (కలెక్టరేట్), ఆంధ్రజ్యోతి

● మత్స్య సంపద వృద్ధికి ఈ రెండు నెలలే కీలకం

● పులికాట్‌కూ వర్తింపు

జిల్లాలో చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్లూరుపేట, తడ మండలాల్లో 75 కిలోమీటర్ల పొడవున సముద్ర తీరం విస్తరించి ఉంది. తీర గ్రామాల్లోని మత్స్యకారులు చేపల వేటతో జీవనం సాగిస్తున్నారు. వీరు 25 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నుంచి వేటకు వెళుతుంటారు. సముద్ర జలాల్లో మత్స్య సంపద పెంపు, మత్సకారుల జీవనోపాధి మెరుగు పరచడమే ధ్యేయంగా వేట నిషేధాన్ని 61 రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. రొయ్యలు, చేపలు ఏప్రిల్ నుంచి జూన్ నెల మధ్య తమ సంతానోత్పత్తికి గుడ్లు పెట్టే కాలంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ కాలంలో వేటను సాగిస్తే గుడ్లు వలలకు చిక్కుకుని సంపద తగ్గే ప్రమాదం ఉంది. ఈ రెండు నెలల పాటు వేటను నిషేధిస్తే, ఆ తర్వాత ఏడాది పాటు మత్స్యకారులకు సంపద ఎక్కువగా లభిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. పులికాట్ సరస్సుకు కూడా ఈ నిబంధన వర్తింపచేసినట్లు వారు తెలిపారు.

నిషేధ కాలంలో భృతి

చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం జీవన భృతి అందజేస్తోంది. ఈ భృతి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం గతేడాది రూ.10వేలు ఇస్తామని ప్రకటించింది. అప్పటి జగన్ ప్రభుత్వం వడపోత వల్ల చాలా మంది మత్స్యకారులు భృతికి దూరమయ్యారు. ఈ ఏడాది చేపల వేట నిషేధ కాలంలో భృతిని రూ.20వేలకు పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరుకు వారికి అందజేయనుంది.

నిధులు మంజూరైన వెంటనే వారి ఖాతాల్లో జమ

వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ప్రభుత్వం రూ.20 వేల భృతి అందిస్తుంది. ఈ నిధులు మంజూరైన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తాం. మత్స్యకారులను ఈ రెండు నెలల పాటు ఆదుకుంటాం.

- కలెక్టర్ వెంకటేశ్వర్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఈ 61 రోజుల్లో ఎవరైనా వేట సాగిస్తే జరిమానాతో పాటు బోటు రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తాం. మరబోట్లు ఉన్నవారంతా ఈ నిషేధాన్ని పాటించాల్సిందే.

- రాజేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి

జిల్లా వివరాలు

సముద్ర తీరం పొడవు : 75 కిలోమీటర్లు
తీర ప్రాంత మండలాలు : ఐదు
మత్స్యకార గ్రామాలు : 42
మత్స్యకారులు : 20వేల మంది
వేట సాగించేవారు : 3,876 మంది
సముద్ర తీరంలో వేట సాగించే బోట్లు : 878

ఇళ్లకు చేరిన మత్స్యకారులు

కోట, ఆంధ్రజ్యోతి: చేపల వేట నిషేధం నేపథ్యంలో సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులంతా ఇప్పటికే ఇళ్లకు చేరుకున్నారు. తమ పడవలను సముద్ర తీరంలో భద్రపరుచుకున్నారు. ఈ 61 రోజుల పాటు పడవలన్నీ తీరానికే పరిమితం కానున్నాయి.

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న మినీ లారీ బోల్తా

● వాహనం తీసుకుని పరారైన అక్రమార్కులు

● వంద బస్తాలు ఎత్తుకెళ్లిన స్థానికులు



దిగువ చావాలిలోని ఓ ఇంటి వద్ద ఉంచిన రేషన్ బియ్యం

పెళ్లకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పెళ్లకూరు మండలం 71వ జాతీయ రహదారిపై దిగువ చావాలి వద్ద రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న మినీ లారీ సోమవారం బోల్తా పడింది. వెంటనే రేషన్ మాఫియా ముఠా మినీ లారీని పైకి లేపి అక్కడ నుంచి వాహనం తీసుకుని పరారయ్యారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు వంద బస్తాల బియ్యాన్ని ఎత్తుకెళ్లిపోయారు. మిగిలిన బియ్యాన్ని దిగువ చావాలి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్‌తో తరలించిన్నట్లు తెలిసింది. ఆ బియాన్ని తన ఇంటివద్ద దించడంతో టీడీపీ నాయకుడు నేలవల్లి సిద్దులయ్యనాయుడు, గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ నాగరాజు గ్రామానికి చేరుకుని విచారించారు. 2300 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వీఆర్వోలు రమేష్, వంశీకృష్ణకు అప్పగించారు. వారు ఆ బియ్యాన్ని స్థానిక చౌక దుకాణదారుడికి అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్‌లో బాలికలదే హవా

తిరుపతి(విద్య), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఫలితాల్లో అధికంగా బాలికలు ఉత్తీర్ణత సాధించి హవా చాటారు.

● ఫస్టియర్ జనరల్ విభాగంలో 15,649 మంది బాలురు పరీక్ష రాయగా, 10,322 మంది పాసై 66 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. బాలికలు 14,701 మంది పరీక్షలు రాయగా 11,311 పాసై 77 శాతం ఉత్తీర్ణత సాధించారు.

● సెకండియర్‌లో 13,880 మంది బాలురకు 11,628 మంది పాసై 84 శాతం.. 13,561 మంది బాలికల్లో 12,023 మంది పాసై 89 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

● ఒకేషనల్ విభాగం ఫస్టియర్‌లో 555 మంది బాలురకు 297 మంది పాసై 54 శాతం.. 571 మంది బాలికల్లో 473 మంది పాసై 83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

● సెకండియర్‌లో 496 మంది బాలురకు గాను 370 మంది పాస్ అయి 75 శాతం.. 434 మంది బాలికల్లో 409 మంది పాసై 94 శాతం ఉత్తీర్ణతను సాధించారు.

22 మందికి టీడీఆర్ బాండ్ల పంపిణీ



లబ్ధిదారులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తున్న కమిషనర్ మౌర్య

తిరుపతి, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారిలో 22 మందికి సోమవారం బాండ్లు పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీడీఆర్ మేళాలో అర్హత పొందిన వీరికి కమిషనర్ మౌర్య బాండ్లు అందించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి సంబంధించి 95 శాతం ఆన్‌లైన్ చేశామని ఆమె తెలిపారు. కోర్టు కేసులు, ప్రభుత్వ, టీటీడీ భూములు, 22ఏ కింద ఉన్నవి మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఐదు బాండ్లు ఇచ్చామని, సోమవారం 22 బాండ్లు ఇచ్చామన్నారు. ఖాళీ జాగాలకు స్థానిక విలువ ప్రకారం గుర్తించామన్నారు. టీడీఆర్ బాండ్ల కమిటీ సమావేశమై 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తరువాత బాండ్లు అందజేస్తామని అన్నారు. వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్డీ విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో డ్రైవర్ల మధ్య ఘర్షణ

● చికిత్స పొందుతూ ఒకరి మృతి

తిరుమల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో డ్రైవర్ల దాడిలో గాయపడిన ఓ జీపు డ్రైవర్ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అన్నమయ్య జిల్లా కురబలకోటకు చెందిన వెంకటశివ తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్‌గా ఉంటున్నాడు. ఈనెల 12న పోలీస్‌కాంప్లెక్స్‌కు సమీపంలోని రాంబగీచా బస్టాండు సమీపాన ఇతడు తన వాహనాన్ని నిలిపాడు. పార్కింగ్ విషయంలో తిరుపతికి చెందిన మరో ముగ్గురు డ్రైవర్లు వెంకటశివతో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరిగి వెంకట శివపై రాయితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వెంకటశివను పోలీసులు తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి పంపారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మద్యం మత్తులోనే డ్రైవర్లు దాడి చేసినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. డ్రైవర్ మృతి సమాచారాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు.

కమనీయం సంగమేశ్వరుడి కల్యాణం



స్వామి, అమ్మవార్లకు కల్యాణం జరుపుతున్న వేదపండితులు

కోట, ఏప్రిల్ 14: కోట మండలం గూడలిలో గల కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అశేష భక్తజన సందోహం నడుమ కామా ఈదేవి, సంగమేశ్వరుడి కల్యాణాన్ని వేదపండితులు జరిపారు. కామాక్షీదేవిని వివాహానికి ఒప్పించే ఘటనలు, సంగమేశ్వరుడు తన మామను పిల్లనడిగే ఘటనలు వేదపండితులు కళ్లకు కట్టినట్లుగా అభినయించారు. స్వామివారు, అమ్మవారికి తాళిబొట్టు కట్టే సన్నివేశాలను వేదపండితులు చూపించి మేళతాళాల మధ్య కల్యాణం జరిపించారు. స్వామివారి కల్యాణం జరుగుతున్న సమయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు పలు ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు వివాహాలు చేసుకుని ఒక్కటయ్యాయి.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ప్రిన్సిపాళ్లు, పూర్వ విద్యార్థులు

చిల్లకూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చిల్లకూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అంబేడ్కర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డెవిడ్, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గురుకులంలో అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అసమానతలను తొలగించి అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీం, బాలరామిరెడ్డి, పీడీలు శిరేష్, జానకిరామయ్య, మీరసాహెబ్, ఆనందరావు, సీవీసుబ్బారావు, విజయ్‌కుమార్, మల్లికార్జున్, పూర్వపు విద్యార్థులు వెంకటేశ్వర్లు, సురేష్, ప్రవీణ్, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, రమేష్ ప్రసాద్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, శేఖర్, శంకర్, అరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆర్థోపెడిక్ సేవలను సద్వినియోగం చేసుకోండి



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ గుడారు జగదీష్

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక జీఎస్ఆర్ సోషల్ సర్వీసు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆర్థోపెడిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ గుడారు జగదీష్ అన్నారు. సోమవారం స్థానిక జీఎస్ఆర్ ఇంటి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్నవారికి చికిత్స అందించారు. కార్యక్రమంలో జీఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు గంగోడు నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం పట్టణంలోని ముస్లింలు నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నెల్లూరులో జరిగే ర్యాలీలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

దుకాణాల్లో తనిఖీలు

కోట, ఏప్రిల్ 14: మండల పరిధిలోని విద్యానగర్, కోట పట్టణంలోని పలు దుకాణాల్లో సోమవారం తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్ తనిఖీలు నిర్వహించారు. చిల్లర దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్లు, కూరగాలయలు, పండ్ల దుకాణాల్లో తూనికలను పరిశీలించారు. కొంతమంది దుకాణదారులకు నోటీసులు ఇవ్వగా, కొంతమందికి జరిమానా విధించారు.

వైసీపీ నేతకు ఎంపీ పరామర్శ

బాలాయపల్లి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని జయంపు గ్రామానికి చెందిన వెంకటగిరి ఏఎంసీ మాజీ ఛైర్మన్ వెందోటి మధుసూదన రెడ్డి కుటుంబాన్ని సోమవారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పరామర్శించారు. ఇటీవల మధుసూదనరెడ్డి తల్లి వెందోటి సుగుణమ్మ మృతి చెందారు. ఎంపీ గురుమూర్తి సోమవారం మధుసూదన రెడ్డి నివాసానికి వెళ్లి సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులు వెందోటి మనోహర్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, శ్రీరాములు, వెలంపాటి కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి

గూడూరు అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక నీళ్లట్యాంకు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చే ప్రక్రియను ప్రభుత్వం నిలుపుదల చేసి రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15,16,17 తేదీల్లో మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, బీవీ రమణయ్య, ప్రసాద్, మణి, రాఘయ్య, ఆనంద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చీరకు నిప్పంటుకుని వివాహిత మృతి

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కలివేలమ్మ వీధికి చెందిన రూప(35) చీరకు నిప్పంటుకుని మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు... రూప ఎంజేఆర్ సర్కిల్‌లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తోంది. భర్త శ్రీనివాసులు మద్యం బానిసయ్యాడు. అతని చేత తాగుడు మాన్పించడానికి బెదిరించబోగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని తీవ్రంగా గాయపడింది. వెంటనే తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుబ్బారావు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

తడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తడ ఐటీఐ వద్ద సోమవారం ట్రాక్టర్ ఢీకొనడంతో తమిళనాడు రాయపేటకు చెందిన సయ్యద్ షాహిద్ ఉల్లా(20) మృతి చెందాడు. మరో యువకుడు సయ్యద్ పర్వాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు.. తమిళనాడు రాయపేటకు చెందిన సయ్యద్ షాహిద్ ఉల్లా, అతని స్నేహితుడు సయ్యద్ పర్వాన్ మోటరు సైకిల్‌పై వరదయ్యపాలెం వద్దనున్న వాటర్‌పాల్స్‌కు బయలుదేరారు. తడ ఐటీఐ వద్ద వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఇరువురికీ తీవ్ర గాయా లయ్యాయి. వెంటనే 108వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సయ్యద్ షాహిద్ ఉల్లా మృతి చెందాడు. మరో యువకుడిని మెరుగైన చికిత్స కోసం చెన్నై తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

తడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తన భర్త సంతోష్ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని పూడికుప్పానికి చెందిన మండి పవిత్ర సోమ వారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పూడికుప్పం గ్రామానికి చెందిన సంతోష్‌తో తడకుప్పానికి చెందిన పవిత్రతో ఐదేళ్ల కిత్రం వివాహ మైంది. సంతోష్ చెడు వ్యసనాలకు బానిసై భార్య పవిత్రను అదనపు వరకట్నం కోసం తరచూ వేదింపులకు గురిచేసేవాడు. పవిత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దుకాణాల్లో తనిఖీలు

కోట, ఏప్రిల్ 14: మండల పరిధిలోని విద్యానగర్, కోట పట్టణంలోని పలు దుకాణాల్లో సోమవారం తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్ తనిఖీలు నిర్వహించారు. చిల్లర దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్లు, కూరగాలయలు, పండ్ల దుకాణాల్లో తూనికలను పరిశీలించారు. కొంతమంది దుకాణదారులకు నోటీసులు ఇవ్వగా, కొంతమందికి జరిమానా విధించారు.





స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు - పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఈశ్వరయ్యస్వామి తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు ● శివనామస్మరణతో మార్మోగిన దేవునివెల్లంపల్లి



తిరునాళ్లకు హాజరైన భక్తులు

డక్కిలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవునివెల్లంపల్లి భక్తజనంతో కిక్కిరిసిపోయింది. ఎటు చూసినా శివన్నామ స్మరణే వినిపించింది. శివ శివా... శంభోశంకర అని భక్తికోటి పిలుపుతో పరమ శివుడు పరవశించిపోయాడు. సోమవారం అర్ధరాత్రి మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న పూల అలంకరణతో తయారు చేసిన ప్రత్యేక వాహనంపై శివపార్వతులు కొలువుదీరి అశేష భక్త జనాన్ని కటాక్షించారు. తమ ఇలవేల్పు దివ్య స్వరాపాన్ని తిలకించిన భక్తులు ఆనందడోలికల్లో మునిగితేలారు. సోమవారం ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవతో స్వామివారిని మేలుకొల్పారు. 5 గంటలకు అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం, ఉదయహారతి కార్యక్రమాలు నిర్వహించారు. 6 గంటలకు గణపతి పూజ, నవగ్రహ మండపారాధన, 7 గంటలకు కలశస్థాపన, 8 గంటలకు నవగ్రహోమం, పూర్ణాహుతి, 9 గంటలకు శివపార్వతుల చిత్రపటాల ఊరేగింపు జరిగింది. రాత్రి 6 గంటలకు శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మండపాన్ని సోభాయానమానంగా పూలతో అలంకరించి పండితుల వేదమంత్రోచ్ఛారణలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సింధు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణంలో పలు జంటలు వివాహాలు చేసుకొని ఒక్కటయ్యారు. రాత్రి 12 గంటలకు స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం వెంట భక్తులు అనుసరించి చివరిసారిగా శివపార్వతులను దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.





డంపింగ్ యార్డులో మంటలు - రహదారిని పొగ కమ్మేయడంతో ఆగిపోయిన వాహనాలు

డంపింగ్ యార్డులో మళ్లీ మంటలు

జాతీయ రహదారిని కమ్మేసిన పొగ

వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట హోలిక్రాస్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న డంపింగ్ యార్డులో సోమవారం మళ్లీ మంటలు చెలరేగాయి. మంటల కారణంగా జాతీయ రహదారితో పాటు సమీపంలో ఉన్న వట్రపాలెం, పడమటి కండ్రిగ, మన్నారు పోలూరు ప్రాంతాల వరకు దట్టమైన పొగ వ్యాపించడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా జాతీయ రహదారిని దట్టంగా పొగ కమ్మేయడంతో దారి కనిపించకపోవడంతో వాహనాలు ఆగిపోయాయి. జాతీయ రహదారిపై కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరాయి. విషయం తెలుసుకున్న హైవే సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వాహనాలను నెమ్మదిగా పంపించి ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, చిన్న పిల్లలు ఉన్న వాహనాలను చెంగాళమ్మ ఆలయ మార్గం వైపు పంపించారు. మున్సిపల్ అధికారులు అగ్నిమాపక వాహనాలు తెప్పించి మంటలను అదుపుచేసే పనుల్లో నిమగ్నమయ్యాన్నారు.డంపింగ్ యార్డులో మంటలు చెలరేగడం వారంలో ఇది రెండోసారి.

వైభవంగా శ్రీరాముడి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

గూడూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోనేటిమిట్టలోని కోదండరామాంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి విశ్వక్సేనా ప్రార్థన, రథబలి, రథఅంగహోమం, బలిహరణ పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి రథంపై ఉంచి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభోపేతంగా రథోత్సవం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పట్టణపుర వీధుల్లో రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. డాక్టర్లు జనార్దనరెడ్డి, రోహిణమ్మ కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ



అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్‌వో రమణయ్య

నాయుడుపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని నాయుడుపేట అగ్నిమాపక అధికారి(ఎస్ఎఫ్‌వో) రమణయ్య తెలిపారు. పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఏరియా కోర్డినేటర్ నూర్ రియాజ్, ప్రిన్స్‌పాల్ మల్లికార్జున, ఏవో గౌస్, ఎల్ఎఫ్ చంద్రబాబు, రామకృష్ణ, మురళి, సందీప్, నాగరాజు, పోలయ్య, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, అగ్నిమాపక శాఖ అధికారులు విజయ్‌కుమార్, డేవిడ్‌సన్, అంజినాయుడు, ప్రదీప్, శ్రీనివాసులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కోట: పట్టణంలోనిఅగ్నిమాపక కార్యాలయ ప్రాంగణంలో అగ్నిమాపక వారోత్సవాలను తహసీల్దార్ జయజయరావు, అగ్నిమాపక అధికారి హరీష్ ప్రారంభించారు. స్థానిక వసతిగృహాల విద్యార్థినులకు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిప్రమాదాలకు సంబంధించిన కరపత్రాలను అధికారులు ఆవిష్కరించారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అగ్నిమాపక అధికారి నారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.







గూడూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్ - సూళ్లూరుపేటలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ - వెంకటగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సహదేవయ్య తదితరులు

ఆదర్శనీయుడు అంబేడ్కర్





అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న షార్ డైరెక్టర్ రాజరాజన్ - పెళ్లకూరులో టీడీపీ నాయకుల నివాళి

గూడూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని నీళ్లట్యాంకు సమీపంలో, టవర్‌క్లాక్ సెంటర్ వద్ద, శాంతినగర్‌లోని అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

వెంకటగిరి: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు ఈఎస్ఎస్ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, ఎంఆర్‌పీఎస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఛైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, కమిషనర్ వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

సూళ్లూరుపేట: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏడీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంతకుముందు వినాయకుడి గుడి వద్ద నుంచి ర్యాలీగా ఆర్టీసీ బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నివాళులర్పించారు.

నాయుడుపేట: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చెర్మన్ షేక్ రఫీ, నానాబాల సుబ్బారావు, జీవీఆర్ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని గాంధీ మందిరం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిల్లకూరు: మండలంలోని తిమ్మనగారిపాళెంలో అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దారు శ్రీనివాసులు, ఎస్‌ఐ సురేష్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు సుమలత, శివ, ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: అంబేడ్కర్ రైట్స్ సోషల్ జస్టిస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలాయపల్లిలోని అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. జయంపు గ్రామంలోని అంబేడ్కర్ యువత ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

పెళ్లకూరు: మండల కేంద్రమైన పెళ్లకూరులో అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, నాయకులు పేరం రమేష్ నాయుడు, కలవకోలు మునీష్, మధు నాయుడు, కందమూడి శివకుమార్, నాగేంద్రప్రసాద్ నాయుడు, అక్కగారిపేటలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కలిచేటి నరసింహులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోట: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ నాయకులు జలీల్ అహ్మద్, మోహన్‌రెడ్డి, మధుయాదవ్, తీగల సురేష్‌బాబు, దారా సురేష్, షంషాద్దీన్, భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, రాధకృష్ణారెడ్డి, ప్రసాద్‌గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

దొరవారిసత్రం: ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అజయ్‌కుమార్, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా కేపీవీ కండ్రిగలోని అంబేడ్కర్ విగ్రహానికి వైసీపీ మండల కన్వీనర్ రాహుల్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు.

ఓజిలి: ఎంపీడీవో కార్యాలయం, బస్టాండు వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండు వద్ద ఎస్‌ఐ స్వప్న కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ నాయకులు శ్రావణ్, విక్లేష్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో మనోహర్ గౌడ్ నివాళులర్పించారు.

సూళ్లూరుపేట: అంబేడ్కర్ కలలు కన్న సమ సమాజాన్ని సాధించుకుందామని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ అన్నారు. సోమవారం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. షార్‌లోని బ్రహ్మప్రకాష్ ఆడిటోరియంలో అంబేడ్కర్ చిత్రపటానికి షార్ డైరెక్టర్ రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి డిప్యూటీ డైరెక్టర్ గోపికృష్ణ తదితరులు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, షార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పెళ్లకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని అక్కగారిపేటలో విద్యార్థులకు వాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి బహుమతులు అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.